

ప్రేమ వ్యవహారం మూలంగా యువతి అనుమానాస్పద మృతి.. హత్యా ..ఆత్మహత్యా? 2

# నిజం చెప్తుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

రికార్డు స్థాయిలో కాన్వాసింగ్ అసోసియేషన్ కోదాడ వినాయకుని లడ్డు పాట

- రూ.1,15,116 లకు పాడి కైవసం చేసుకున్న న్యూ షిరిడి లారీసప్లై ఆఫీస్ యజమానులు పిన్నపు రెడ్డి వీరారెడ్డి, కంబాల వీరబాబు 4

సూర్యాపేట | మంగళవారం | 17-09-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 204 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## రాజీవ్ విగ్రహాన్ని తొలగించే

# దమ్ముందా

- మీ ఫామ్‌హౌజుల్లో జిల్లేళ్లు మొలిపిస్తా
- పదేళ్లపాటు తెలంగాణతల్లి విగ్రహం ఎందుకు పెట్టలే
- సచివాలయం ముందు కెసిఆర్ విగ్రహం పెట్టాలని చూశారు
- రాజీవ్ లేకుంటే దేశంలో ఐటి ఎక్కడుండేది
- పదేళ్లపాటు కుటుంబ పాలన చేసి..గాంధీలపై విమర్శలా
- రాజీవ్ విగ్రహావిష్కరణ సభలో కెసిఆర్ కుటుంబపై సిఎం రేవంత్ ఫైర్



హైదరాబాద్,సెప్టెంబర్16 నిజం చెపుతాం

తెలంగాణ సచివాలయం ఎదుట సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి సుదీర్ఘంగా విమర్శలు చేశారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అని.. రాష్ట్రాన్ని కాపాడేది కూడా తామే అని రేవంత్ చెప్పారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే.. దాన్ని తీసేస్తామని బీఆర్ఎస్ నేతలు అనడంపై రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా తెలంగాణ తల్లి విగ్రహం పెట్టకుండా పామ్‌హౌజ్‌లు, ప్రగతిభవన్‌లు, కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టులు కట్టుకున్నారని మండిపడ్డారు. అలాంటి వారు ఇవాళ తెలంగాణ తల్లి గురించి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. ఆ గాడిదలకు బుద్ది లేదు.. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముట్టి చూడండి బిడ్డా.. ఎవడు వస్తాడో రండి.. నేను చూస్తా. రాజీవ్ గాంధీ విగ్రహం సాక్షిగా నేను ప్రతిజ్ఞ చేస్తున్నా. తెలంగాణ తల్లి విగ్రహాన్ని దేశం అబ్బురపడే రీతిలో మేం ప్రతిష్ఠ చేస్తాం. డిసెంబర్9న తెలంగాణ ప్రకటన వచ్చిన రోజుకు గుర్తుగా సచివాలయంలో ప్రతిష్టామని అన్నారు. అలాగే కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి మహనీయులకి విలువ ఇవ్వని సన్నాసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. కేసీఆర్, ఆయన కొడుకు కెటిఆర్ తెగించి దోచుకున్నారు. ఆ కాలకేయ ముఠా, మిడతల దండు నుంచి తెలంగాణను కాపాడుకుందాం అని రేవంత్ సంచలనంగా విమర్శలు చేశారు. కేసీఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు లక్ష్యంగా రేవంత్ రెడ్డి తీవ్రంగా, ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. ట్విటర్ పిట్ట అయిన కేటీఆర్ కు కంప్యూటర్ తెచ్చిందే రాజీవ్ గాంధీ కదా. లేకపోతే గుంటూరులో ఇడ్లీ, వడ అమ్ముకునే వాడు. కేటీఆర్ ఐటీ శాఖ మంత్రి అయ్యాడు అంటే అది రాజీవ్‌గాంధీ చలవే. పదవులు, ప్రాణత్యాగం అంటే గాంధీ కుటుంబం మాత్రమే గుర్తుకు వస్తుంది. కేటీఆర్ అయ్య ముఖ్యమంత్రి.. కేసీఆర్ కొడుకు మంత్రి.. అల్లుడు హరీశ్ రావు ఇరిగేషన్ మంత్రి, ఒకరు రాజ్యసభ, మరొకరు ఎమ్మెల్సీ. ఇలా కటుఉంబ పాలన చేసిన వారు గాంధీ కుటుంబ పాలన గురించా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. కేసీఆర్ వేల ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టిండు. అలాంటిది తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడానికి పదేళ్లు సరిపోలేదా? మీ ఫామ్ హౌస్‌లలో జిల్లేడు మొలిపిస్తా.. అలాగే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం లోపల పెట్టిస్తున్నం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. అలాగే చాకలి ఐలమ్మ పేరుతో మహిళా యూనివర్సిటీ, సురవరం ప్రతాపరెడ్డి పేరుతో తెలుగు వర్సిటీకి పేరు పెట్టుకోబోతున్నామని అన్నారు. ఐదేళ్లు మహిళకు మంత్రి వర్గంలో చోటు ఇవ్వని సన్నాసులకు మహిళా అభివృద్ధి గురించి ఏం తెలుస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. రాజీవ్ గాంధీ తెచ్చిన కంప్యూటర్ పరిజ్ఞానంతోనే అమెరికా వెళ్లి జాబ్ చేశావు.. ఐటీ మంత్రి అయ్యావ్, లేకపోతే కేటీఆర్ మంత్రి దరిద్రం ఉండేది కాదు అని విమర్శించారు. లేకపోతే గుంటూరులో చాయ్, టిఫిన్స్ అమ్ముకుంటూ ఉండేవాడివి.. సిద్దిపేటలో ఛాయ్ అమ్ముకుంటూ ఉండేటోడివి అంటూ ఎద్దేవా చేశారు. ఎంత బలుపు మాటలు.. అధికారం పోయిన మదం తగ్గలేదని కేటీఆర్ పై ధ్వజమెత్తారు. త్యాగాలు అంటే నెహ్రూ, ఇందిరమ్మ, రాజీవ్ కుటుంబాలవేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.



## ఒకేరోజు 13,326 చోట్ల గ్రామ సభలు నిర్వహణ

- వరల్డ్ రికార్డ్స్ యూనియన్ గుర్తింపు అందుకున్న పవన్

అమరావతి,సెప్టెంబర్16 నిజం చెపుతాం

ఏపీలో ఆగస్టు 23న రికార్డు స్థాయిలో ఒకేరోజు 13,326 చోట్ల గ్రామ సభలు నిర్వహించారు. దీన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ గుర్తించింది. ఈ మేరకు రికార్డు ధ్రువపత్రాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు అందజేశారు. పంచాయతీరాజ్ మంత్రిగా పవన్ బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లోనే ప్రపంచ రికార్డు నమోదైంది. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. స్వపరిపాలన ఆకాంక్ష ప్రయాణంలో కొత్త మైలురాయి ఆనందంగా ఉందని అన్నారు. ఇందులో భాగస్వాములైన అధికారులు, స్థానిక సంస్థలు, ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. గ్రామసభలో పాల్గొని దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ వ్యాప్తంగా ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు ఏపీ ప్రభుత్వం నిర్వహించిన విషయం తెలిసిందే. పెద్ద ఎత్తున గ్రామ సభలను నిర్వహించడాన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ గుర్తించింది. ఇందుకు సంబంధించిన రికార్డ్ పత్రాన్ని, మెడల్‌ను సోమవారం ఉదయం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ అఫిషియల్ రికార్డ్స్ మేనేజర్ క్రిస్టఫర్ టేలర్ క్రాఫ్ట్ అందజేశారు. ఒకే రోజు ఈ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో సభలు నిర్వహించడం అతి పెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తున్నట్లు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ప్రతినిధి తెలియజేశాడు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు ప్రపంచ రికార్డు వరించడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు.

## అక్టోబర్‌లో అర్హులందరికీ రేషన్ కార్డులు

- వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్

హైదరాబాద్,సెప్టెంబర్16 ( నిజం చెపుతాం

రేషన్ కార్డులు, హెల్త్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది.అక్టోబర్‌లో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్, హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించింది. సోమవారం కేబినెట్ సబ్ కమిటీ భేటీ జరిగింది. అనంతరం మంత్రి ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేబినెట్ సబ్ కమిటీ భేటీలో చర్చించిన విషయాలను మీడియాకు వెల్లడించారు.కొత్త రేషన్ కార్డు విధివిధానాలు రూపొందిస్తున్నామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. తెల్ల రేషన్ కార్డు అర్హులు ఎవరనేదానిపై వచ్చే భేటీలో నిర్ణయిస్తామన్నారు. ఇతర రాష్ట్రాల్లో రేషన్ కార్డులు ఎలా ఇస్తున్నారనేదానిపై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డుల నిబంధనలు ఎలా ఉండాలని పార్టీలకు లేఖ రాశామన్నారు.. కొంత మంది ప్రజాప్రతినిధులు విలువైన సూచనలు చేశారు. వచ్చిన సూచనలన్నీ సమావేశంలో చర్చించామని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. అందరికి ఆరు కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామన్నారు. గత ప్రభుత్వం 49 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చింది..అవి కూడా బై ఎలక్షన్ వచ్చిన నియోజకవర్గాల్లోనే రేషన్ కార్డులు ఇచ్చారు.

## గణేశ్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

- జీహెచ్‌ఎంసీ పరిధిలో 300కు పైగా క్రేన్‌లు ఏర్పాటు
- ఖైరతాబాద్ వినాయకుడి వద్ద మంత్రి పొన్నం పూజలు
- నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి
- మహాగణపతి దర్శనాల నిలిపివేతతో భక్తుల నిరాశ



హైదరాబాద్,సెప్టెంబర్16( నిజం చెపుతాం

గణేశ్ నవరాత్రులు విజయవంతమయ్యాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఆయన ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ..ప్రభుత్వం తరపున నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశామని.. మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం ఇచ్చినట్లు చెప్పారు. నిమజ్జనం కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ట్యాంక్ బండ్ చుట్టూ 135, మొత్తం జీహెచ్‌ఎంసీ పరిధిలో 300కు పైగా క్రేన్‌లు అందుబాటులో ఉంటాయని వివరించారు. నిమజ్జన ఉత్సవాలకు ప్రజలు సహకరించాలని కోరారు. వీలైనంత వరకు మంగళవారం రాత్రి లోపు నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేయాలని భావిస్తున్నట్లు పొన్నం ప్రభాకర్ చెప్పారు. హైదరాబాద్ జంట నగరాలకు సంబంధించి గణెళిష్ నిమజ్జనం కోసం ఏర్పాట్లు పూర్తి చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మహాగణపతి నిమజ్జనం కోసం జరుగుతున్న ఏర్పాట్లు పొన్నం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మొదటిసారి మండపాలకు ఉచిత విద్యుత్ ఇచ్చామని తెలిపారు. శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో నిర్వాహకులు పూజ కార్యక్రమాలు చేశారన్నారు. మంగళవారం నిమజ్జన ఘట్టమని.. భక్తులు శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. 360 క్రేన్లు హైదరాబాద్ మొత్తం ఏర్పాటు చేశామని తెలిపారు. మొబైల్ క్రేన్లు కూడా ఉన్నాయన్నారు.

## విశాఖలో వందేభారత్ ప్రారంభం

- త్వరలోనే రైల్వేజోన్‌కు శంకుస్థాపన
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

విశాఖపట్నం,సెప్టెంబర్16( నిజం చెపుతాం

విశాఖ రాయపూర్ (దుర్గ ) వందేభారత్ రైల్‌ను సోమవారం విశాఖ రైల్వేస్టేషన్‌లో జెండా ఊపి కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. ఈ నెల 20 నుంచి రెగ్యులర్ సర్వీస్‌గా విశాఖ - రాయ్‌పూర్ వందే భారత్ తిరగనున్నది. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... విశాఖపట్నం మీదుగా నడిచే నాల్గో వందే భారత్ రైలు ఇదని చెప్పారు. రైల్వే ద్వారా దేశంలో అభివృద్ధి శరవేగంగా జరిగిందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విశాఖలో మూడు వందే భరత్ రైళ్లను ప్రారంభించినట్లు తెలిపారు. దేశంలో పూర్తి కెపాసిటీతో నడుస్తున్న రైల్ విశాఖ- సికింద్రాబాద్ వందే భారత్ అని అన్నారు.

## సుందరయ్య నగర్ మహా అన్న ప్రసాదం కార్యక్రమం...

**సుందరయ్య నగర్ ఉత్సవ కమిటీ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సత్యనారాయణ సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సుందరయ్య నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేసిన నవరాత్రుల వేడుకల్లో భాగంగా గత 22 ఏళ్లుగా సుందరయ్య నగర్ లో గణేష్ ఉత్సవాలు జరుగుతున్నాయని, సుందరయ్య నగర్ గణేశ్ ఉత్సవ కమిటీ వివరించారు. విగ్రహ దాత వాసం రామ్మోహన్రావు రమాదేవి దంపతులు లడ్డు దాతలు రామరాజు నాగేష్ ప్రియాంక దంపతులు కేశవరావు సూర్య కళ నవీన్ స్రవంతి దంపతులు వారికి విజయ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఊరేగింపు రోజు పులిహార దాత అక్కినపల్లి సత్యనారాయణ మునేశ్వరి దంపతులు శెట్టిపల్లి రంగారావు అండ్ సన్స్ వారి ఆధ్వర్యంలో పులిహూర ప్రసాదం ఏర్పాటు చేశారు వారికి విజయ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా కలగాలని ఆ కమిటీ వారు కోరుకున్నారు.ఈ సంధర్భంగా అత్యంత భక్తశ్రద్ధలతో జరుపుతున్న గణేష్ ఉత్సవ కమిటీని సుందరయ్య నగర్ వాసులు అభినందించారు. అనంతరం మహాగణపతి ప్రత్యేక పూజా చేసిన లడ్డు ప్రసాదం వేలం పాటలో భక్తులు పాల్గొన్నారు . విఘ్నధిపతి అయిన గణేశుడు ఆది దేవుడు అని, ప్రకృతి విపత్తులు రాకుండా, పాడిపంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలు జీవించాలని కోరారు. ఈ సంధర్భంగా ఉత్సవ కమిటీ . నిర్వహించిన అన్న ప్రసాదం కార్యక్రమానికి సుమారు 1500 మంది హాజరై, అన్న ప్రసాదాన్ని స్వీకరించినట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు వంట మాస్టర్ సంగయ్య కు మై టెక్నీషియన్ నాగరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు కమిటీ వారు తెలియజేశారు, అదేవిధంగా నిమజ్జన కార్యక్రమంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సుందరయ్య నగర్ వాసులు పాల్గొని నిమజ్జన కార్యక్రమం టపాసులతో బ్యాండ్ మేళాలతో డీజే లతో అత్యంత అంగరంగ వైభవంగా సుందరయ్య నగర్ ఉత్సవ కమిటీ ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా సుందరయ్య నగర్ వాసులు కోరుకున్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిజం న్యూస్ జిల్లా బ్యూరో అక్కినపల్లి సత్యనారాయణ సుధా వెంకటేశ్వర్లు శ్రీనివాస్ మేదరమెట్ల యాదగిరి బంటి బంకు శివ సంతు మహేష్ ముజాకర్ ఎడారి శ్రీను ప్రసాదు కృష్ణ స్టూడియో కృష్ణ మోహన్ కోటేశ్వరావు ధరణి మహేష్ శ్రీరాం భాస్కర్ బాబు జానీ చక్రధర్ బాబ్బు రవి రంజిత్ వీరయ్య అశోక్ నగేష్ నక్క సురేష్ చరణ్ పవన్ నౌశిక్ రాజేష్ మున్నాభాయ్ ప్రణయ్ స్వాతి భాగ్య మాధవి లక్ష్మి రమాదేవి అనిత మాధవి దేవి అక్షిత అప్పయ్య రమ వాసు సుందరయ్య నగర్ మహిళలు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితర సభ్యులు సుందరయ్య నగర్ వాసులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా చేయాలి

- గంజాయి, మద్యం దొరకనివ్వకుండా చూడాలి
- గంజాయి బెల్ట్ షాపుల నిర్మూలనకు నయా కార్యాచరణ
- ఇల్లీగల్ సేల్, డూప్లికేట్ లిక్కర్, గుడుంబాపై ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదు చేశారు
- ఎక్సైజ్ అధికారుల సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





మునుగోడు సెప్టెంబర్ 16 (నిజం న్యూస్): మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఇల్లీగల్ సేల్, డూప్లికేట్ లిక్కర్, గుడుంబాలపై ఎన్ని కేసులు నమోదు చేశారంటూ ఎక్సైజ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.... నియోజకవర్గంలో మద్యం ఇల్లీగల్ సేల్స్ జరగకుండా చూడాలని సూచించారు... మద్యం షాపుల వద్ద పక్కనే ఉన్న పర్మిట్ రూముల్లో ఉదయం నుండి తాగుడు మొదలు పెడుతున్నారని... ఫర్మిట్ రూముల్లో ఉదయం పూట తాగకుండా కేవలం సాయంత్రం ఐదు గంటల నుండి మాత్రమే పర్మిట్ రూములకు అనుమతులు ఇవ్వాలని చెప్పారు... మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో వైన్ షాపులను తన ఆకస్మికంగా తనిఖీ చేశానని, పర్మిట్ రూముల్లో ఉదయం నుండి తాగుతున్నారని అధికారులకు గుర్తు చేశారు.. గత సంవత్సరం నవంబర్లో మద్యం అమ్మకాలు ఎలా ఉన్నాయి, ఈ సంవత్సరం డిసెంబర్ వరకు మద్యం అమ్మకాలు తగ్గయా పెరిగాయా అనే విషయాలను అధికారులను అడిగారు... మరో 15 రోజుల్లో మొత్తం మద్యం అమ్మకాలు, బెల్ట్ షాపులో నిర్మూలన, గుడుంబా నిర్మూలనపై సమీక్ష చేస్తానని తెలిపారు...

### యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది

యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని, ముఖ్యంగా గంజాయి మద్యం దొరకనివ్వకుండా చేస్తేనే అది సాధ్యపడుతుందని అన్నారు గౌరవం మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు లోని తన క్యాంపు కార్యాలయంలో మునుగోడు మండల నాయకులు పోలీసులతో మునుగోడు మండలంలోని గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్మూలన పై సమావేశం నిర్వహించారు... యువతను చెడు నుండి మంచివైపు మల్లేలా చూడాలని నాయకులకు పోలీసులకు సూచించారు... గంజాయి, బెల్టు షాపుల నిర్మూలనపై రిజిస్టర్ మెయింటైన్ చేయాలని, ఈ రిజిస్టర్లో ఏ ఏ గ్రామాలలో ఎంతమంది తాగుడుకు బానిసయ్యారు, ఎంతమంది యువత గంజాయి డ్రగ్స్ కి అలవాటు పడ్డారు అనే వివరాలు పొందుపరచాలని పోలీసులకు సూచించారు.. ఈ రిజిస్టర్ మెయింటెనెన్స్ వల్ల (గంజాయికి, డ్రగ్స్ కి,మద్యానికి) బానిసలుగా మారిన వాళ్ళని కౌన్సిలింగ్ ద్వారా ఆ మత్తు నుండి బయటపడేసే విధంగా కార్య చరణ రూపొందిస్తున్నామని తెలిపారు.... నియోజక వర్గాన్ని గంజాయి డ్రగ్స్ రహిత, బెల్ట్ షాపుల నిర్మూల న నియోజకవర్గంగా తీర్చిదిద్దడం కోసం కొత్త కొత్త ఆలోచనలతో కార్యాచరణ రూపొందించామన్నారు... ఆ కార్యాచరణ ప్రకారం నాయకులు పోలీసులు పనిచేయాలన్నారు....

ఎక్సైజ్ అధికారుల సమీక్ష సమావేశంలో నల్గొండ ఎక్సైజ్ సూపర్డెంట్ సంతోష్, చండూరు సీఐ కరుణ నాయక్, నాంపల్లి సీఐ నందిగామ సైదులు, చండూ ఎక్సైజ్ చేసే స్వాతిలు పాల్గొన్నారు...

## తెలంగాణ తల్లిగా చాకలి ఐలమ్మను ప్రకటించాలి



వెంటనే ప్రకటించాలి లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం.

రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కో ఆర్డినేటర్ వడ్డేబోయిన శ్రీధర్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబరు 16(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కో ఆర్డినేటర్ వడ్డేబోయిన శ్రీధర్ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.. వీర నారి చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజంగా తెలంగాణ ఉద్యమంపై ప్రేమ ఉంటే చాకలి ఐలమ్మ జయంతిలోగా తెలంగాణ తల్లిగా చాకలి ఐలమ్మను ప్రకటించాలి అని అన్నారు. సాయుధ పోరాటంలో ఆమె చేసిన పోరాటం ప్రపంచానికే స్ఫూర్తి అని ఆమెను తెలంగాణా తల్లిగా ప్రకటించినపుడే నిజమైన నివాళి ఆమెకు వారి ఆత్మకు చేరుతుంది అని ఆయన అన్నారు. తెలంగాణా తల్లిగా ఐలమ్మను ప్రకటించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా రజకులంతా ఒక్కటే ఉద్యమం చేస్తామని డిమాండ్ చేశారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

రాజాపేట,సెప్టెంబర్16(నిజంచెపుతాం)




రాజపేట మండల కేంద్రానికి చెందిన బెజుగం రాధమ్మ, మరియు బేగంపేట గ్రామానికి చెందిన కాసుల వీరమల్లు దశదినకర్మ కార్యక్రమానికి సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నమిలి మహేందర్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గణనాథుని శోభాయాత్ర

ఆలేరు సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం కేంద్రంలోని శివాలయం లో ఏర్పాటు చేసిన గణనాథుని శోభాయాత్ర సోమవారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆ గణనాథునికి నవ రాత్రులు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు చేసి భక్తుల మధ్య మేళ తాళాలతో నృత్యాలు చేస్తూ గణనాధునికి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో పంతులు వేదాటి సత్యం,చింతకింది రామాంజం,పులగం భాస్కర్,పాశికంటి సంతోష్,వలబోజు చందు చారి,బొద్దుల రమేష్,చిట్టిమిల్ల వెంకటేష్,పిస్కె ఉపేందర్ మార్గం శ్రీను,బొమ్మ లింగం, మార్గం శ్రీను,బొమ్మ మురారి,మేడిగే శ్యామ్,మంతపురి భరత్ కుమార్,గంజి రాజేష్,కోరుటూరి రాజు,చిమ్మి ఆనంద్,కన్న వినయ్, చిక్క రమేష్,కాలనీవాసులు,పిల్లలు మహిళలు,యువకులు పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అడవిదేవులపల్లి లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అడవిదేవులపల్లి :సెప్టెంబర్ 16(నిజం న్యూస్)

అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన పెరుమాళ్ళ సాయి లక్ష్మి కి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును 15,000 వేల రూపాయల చెక్కును సోమవారం మండల నాయకుడు బండి నాగేశ్వరావు అందజేయడం జరిగింది. ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు గొడుగు హనుమయ్య,కాంగ్రెస్ నాయకులు అన్నే బోయిన మల్లికార్జున్,మట్టా సైదయ్య, శీలం వీరాంజనేయులు,ఇండ్ల నాగయ్య,సాయం సతీష్,మద్రి హనుమంతు మరియు కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ అభిమానులు పాల్గొన్నారు.



## పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలు

చౌటుప్పల్ ఏసీపీ పీ.మధుసూదన్ రెడ్డి



చౌటుప్పల్,సెప్టెంబర్ 16(నిజం చెపుతాం):

పుస్తకాలు విజ్ఞాన విభాండాగారాలని చౌటుప్పల్ ఏసీపీ పి. మధుసూదన్ రెడ్డి అన్నారు.చౌటుప్పల్ పట్టణంలో నవ చేతన సంచార పుస్తక ప్రదర్శనను ఆయన సోమవారం ప్రారంభించి మాట్లాడారు.ఒక మంచి పుస్తకం పదిమంది స్నేహితులతో సమానమని తెలిపారు. ఎంతోమంది మేధావులు తమ విజ్ఞానాన్ని పుస్తక రూపంలో విడుదల చేస్తారని చెప్పారు.ప్రతి ఊళ్లో గ్రంథాలయం,ప్రతి ఇంట్లో పుస్తకాలు ఉండాలన్నారు.ప్రతి ఒక్కరూ విజ్ఞానం కోసం మంచి పుస్తకాలను చదివే అలవాటును అలవర్చుకోవాలని సూచించారు."చిరిగిన చొక్కా అయినా తొడుక్కో మంచి పుస్తకం కొనుక్కో"అని పెద్దలు చెప్పిన మాటను గుర్తు చేశారు. పుస్తకాలు లేని ఇల్లు కిటికీలు లేని గృహం లాంటిదని తెలిపారు.పిల్లలకు చిన్నతనం నుంచి పుస్తక పఠనం అలవాటు చేయడం వల్ల భాషా నైపుణ్యం,విజ్ఞానం పెరుగుతుందని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలకు,యువతకు, మహిళలకు,పెద్దలకు విజ్ఞానాన్ని,వినోదాన్ని అందించే అన్ని రకాల పుస్తకాలను గ్రామస్థాయిలోకి తీసుకు వచ్చినందుకు నవ చేతన పబ్లిషింగ్ హౌస్ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్,మాజీ ఎంపీటీసీ సభ్యుడు బచ్చునగోని గాలయ్య,సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచి పొట్ట సత్యం,కలకొండ సంజీవ,కొండూరు విప్లవ్,రామలింగం, టంగుటూరి రాములు,రొండి నరసింహ,రెహమాన్,జి. భాస్కర్,నవచేతన సంచార పుస్తకాలయం ఇన్చార్జి సుధాకర్, సిబ్బంది స్వామి,శివ పాల్గొన్నారు.

## ప్రేమ వ్యవహారం మూలంగా యువతి అనుమానాస్పద మృతి.. హత్యా ఆత్మహత్యా?



ప్రేమ వ్యవహారం ఒక యువతి నిండు జీవితాన్ని బలి తీసుకుంది. నమ్ముకున్న వ్యక్తి నట్టేట ముంచాడనే మనస్తాపంలో ఏమో కానీ, యువతి ఊరి చివర చెట్టుకు ఉరి వేసుకుని శవమై వేలాడింది. కొందరు ఇది ఆత్మహత్య అని చెప్తుండగా, యువతి కుటుంబ సభ్యులు మాత్రం ఈ ఘటనలో ప్రేమించిన వ్యక్తి కుటుంబ సభ్యులే హత్యకు పాల్పడ్డారని ఆరోపిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అసలు విషయాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఇక వివరాల్లోకి వెళితే...నల్గొండ జిల్లా దామరచర్ల మండలం మాన్ తండాకు చెందిన భూక్య మౌనిక, పుట్టల గడ్డ తండా కు చెందిన రూపావత్ నాగు నాయక్ గత మూడు సంవత్సరాలుగా ప్రేమలో ఉన్నారు. మౌనిక హైదరాబాద్ లోని ఓ కాలేజీలో డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతూ అక్కడే నాగు నాయక్ తో పరిచయం ఏర్పడి, అది కాస్త ప్రేమకు దారితీసింది. యువతి నాగు నాయక్‌తో కలిసి పుట్టల గడ్డ తండాకు వచ్చింది. ఈ విషయమంతా యువతి కుటుంబానికి తెలియగా వారు అంగీకరించలేదు.మౌనిక కుటుంబ సభ్యులు ఆమెది ఆత్మహత్య కాదని, హత్య అని ఆరోపిస్తూ బోత్తల పాలెం వద్ద హైవేపై రాస్తారోకో నిర్వహించారు. అయినా స్పందన రాకపోవడంతో మౌనిక కుటుంబ సభ్యులు మిర్యాలగూడ-సాగర్ రోడ్డుపై పెద్దఎత్తున బైఠాయించారు. మౌనికను ప్రేమించిన వ్యక్తి నాగు నాయక్, అతని కుటుంబ సభ్యులే హత్య చేసి, దాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించారని ఆరోపణలు చేయడం గమనార్హం.మౌనిక మృతికి కారణమని భావిస్తున్న నాగు నాయక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు మౌనిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తును వేగవంతం చేశారు.

## బిఎల్ఆర్ పాల్గొన్న గణేష్ నిమజ్జన కార్యక్రమం వైభవంగా నిర్వహణ





మిర్యాలగూడ, సెప్టెంబర్ 16(నిజం న్యూస్ ).

రెడ్డి కాలనీ కోదండ రామాలయంలో నేడు వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని, సందడి చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, “వినాయకుని పూజతో మనకు అన్ని విఘ్నాలు తొలగిపోతాయి. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, మట్టి గణపతి పూజలు చేసి పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలను కోరుతున్నాను,” అన్నారు.

కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, “వినాయక చవితి పండుగను మతసామరస్యంతో, సంతోషంగా జరుపుకోవాలి. వినాయకుడి పూజలో వాడే ఆయుర్వేద మూలికలు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి,” అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పైడిమర్ నర్సింహారావు, మందడి రవీందర్ రెడ్డి, తాళ్ల వెంకట్ రెడ్డి, సంఘసంస్కర్త రంగా శ్రీధర్, ప్రముఖ వ్యాపారవేత్త పైడిమర్రి సురేష్, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు గార్లపాటి పండిత్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు పాదూరు ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.గణపతి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి పంచామృతంతో అభిషేకం చేసి, నిమజ్జనం చేయడం కన్నుల పండుగగా మారింది.

## పీసీసీ అధ్యక్షులు బొమ్మగాని మహేష్ కుమారు గౌడును మర్యాదపూర్వకంగా కలిసిన పోలగాని వెంకటేష్ గౌడు ..



మిర్యాలగూడ సెప్టెంబర్ 16 (నిజం న్యూస్)

హైదరాబాద్: పీసీసీ (తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ) అధ్యక్షులు బొమ్మగాని మహేష్ కుమారు గౌడును ఈరోజు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపయన్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మహేష్ కుమారు గౌడు గారు వెంకటేష్ గౌడును సన్మానించి, ఆయన చేస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు. “మీరు నిత్యం కష్టపడి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా చేస్తున్న కార్యక్రమాలను నేను వాట్సాప్ ద్వారా చూస్తున్నాను. మీరు పార్టీకి నిలయమైన నేతగా పనిచేస్తున్నారు,” అని పీసీసీ అధ్యక్షులు పేర్కొన్నారు.మహేష్ కుమారు గౌడు గారు వెంకటేష్ గౌడుకు రానున్న రోజుల్లో పార్టీ భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని స్పష్టం చేశారు. “మీ వంటి యువ నాయకులకు పార్టీ పునర్నిర్మాణంలో కీలక పాత్ర ఉంటుందని నేను నమ్ముతున్నాను,” అని అన్నారు.

వెనకటేష్ గౌడు గారు సీనియర్ నేతలు, కాంగ్రెస్ కార్యకర్తలు, కష్టపడి పని చేసే వారికి న్యాయం చేయాలని పీసీసీ అధ్యక్షునికి విన్నవించారు. “పార్టీలో సుదీర్ఘకాలం సేవలందించిన వారికి గౌరవం లభించాలి,” అని వెంకటేష్ గౌడు అన్నారు.ఈ సమావేశం ద్వారా పార్టీలో నాయకత్వానికి సీనియారిటీకి గౌరవం చేకూర్చడం, కార్యకర్తలను ప్రోత్సహించడం వంటి అంశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి

**గడ్డం వెంకటేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**

ఆలేరు సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం)




నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను నేటి బిజెపి ప్రభుత్వం వక్రీకరిస్తుందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు సోమవారం నాడు స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో డివైఎఫ్ఐ పట్టణ మహాసభ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించి పతోన్మాద భావజాలాన్ని నేటితరం యువతకు తప్పుడు పద్ధతులలో చూపించి యువతను చరిత్రను మోసం చేయాలని బిజెపి కుట్ర చేస్తుందని అన్నారు.నాడు నైజాం సర్కార్కు వ్యతిరేకంగా పోరాడి అనేకమంది కమ్యూనిస్టు యోధులు ప్రాణాలు అర్పించారని వారి ఆత్మ బలిదానాల ఫలితంగానే నేడు స్వేచ్ఛ స్వాతంత్ర వాయువులు అనుభవిస్తున్నామని అన్నారు.ఈ నేపథ్యంలో వీర తెలంగాణ సాయుధ రహితంగా పోరాట స్ఫూర్తిని తీసుకొని యువత పోరాటాలకు రావాలని వారు పిలుపునిచ్చారు.వీరితోపాటు ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ.ఇక్బాల్,డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు చెన్న రాజేష్,పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్,జిల్లా కమిటీ సభ్యులు వడ్డెమాను విప్లవ కుమార్,మాదాని నవీన్,యాట సందీప్,ఆలేటి రాము,ఎండి.అఖిల్,యాసారపు ప్రసాద్,గాడిపల్లి ప్రశాంత్,దండు నాగరాజు,మంగళపల్లి శివకుమార్,ఎండి.బాబా నూరుద్దీన్,ఆర్.వినయ్,సన్నీ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న జాతీయ అధ్యక్షుడు పరిటాల రవికుమార్ గౌడ్

**వేలం పాటలో లడ్డు దగ్గించుకున్న గోపగోని జగన్ గౌడ్-శిల్ప దంపతులు**



రామన్నపేట సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం)

మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో గణేష్ శోభయాత్రలో శ్రీ విగ్నేష్ యూత్ సమక్షంలో సర్దార్ సర్వాయి పాపన్న జాతీయ అధ్యక్షులు పరిటాల రవి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామ లక్ష్మయ్య, మాలింగం వెంకటరమణ, జగన్, శీను, సైదులు, రమేష్, రాముడు, వెంకటేష్, శేఖర్, మల్లేష్, శ్రీశైలం, మల్లేష్ ,గణేష్, అమరేందర్, అమర్నాథ్, నాగరాజు, రాము, కొత్త సంతోష్, శివ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం డప్పు దరువులతో ఉత్సాహంగా కోలాటం సభ్యులతో గ్రామస్తులు చిన్నారులు, యువకులు పెద్దలు అందరూ పాల్గొన్నారు.

# ఈ ఏడాది అధికారిక విమోచన దినోత్సవం లేనట్లే

పెన్ పహాడ్ సెప్టెంబర్ 16 (నిజం న్యూస్)

నిజాం కబంధ హస్తాల నుండి హైదరాబాదు సంస్థానం విముక్తి పొందిన రోజును తెలంగాణ విమోచన లేదా విలీన దినంగా పాటిస్తారు. ఒక్క ముక్కలో చెప్పాలంటే తెలంగాణ స్వాతంత్ర్య దినోత్సవమే తెలంగాణ విమోచన దినోత్సవం.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలంగాణ ఉద్యమం, తెలంగాణ విమోచన దినోత్సవాలపై ఊకదంపుడు నినాదాలు, ఉపన్యాసాలు ఇచ్చే రాజకీయ పార్టీలు అధికారంలోకి రాగానే 'అయిపోయిన పెళ్ళికి మేళాలెందుకు' అన్నట్టు తయారయ్యాయి. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరడంతో అధికారికంగా నిర్వహిస్తారనుకున్న జనాలకు "సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవం" అని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో మళ్ళీ మొదటికొచ్చింది.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి 11 ఏళ్ళు గడుస్తున్నా తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించకుండా ఈ రాజకీయ పార్టీలు చరిత్రను దాస్తూ, ప్రజలను మభ్యపెట్టి కాలం దాటావేస్తున్నాయి. అసలు తెలంగాణ విమోచన దినోత్సవం అంటే ఏమిటి? అఖండ భారతావనికి స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చింది? తెలంగాణ గోడు, స్వతంత్ర పోరు తెలుసుకుందాం రండి...

1947 ఆగస్టు 15న బ్రిటిష్ వారి పాలన అంతమై భారతదేశమంతటా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్నారు. కానీ దేశం నడి బొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయింది. అప్పటి వరకూ బ్రిటిష్ వారికి సామంతుడిగా ఉన్న హైదరాబాద్ నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ తాను కూడా స్వతంత్రుడిని అయ్యానని ప్రకటించుకున్నాడు. హైదరాబాద్ అటు ఇండియాలో, ఇటు పాకిస్తాన్లో కలవదని స్వతంత్రంగా ఉంటుందని ప్రకటించాడు. కానీ సంస్థానంలోని ప్రజలు తాము భారతదేశంలో కలవాలని కోరుకున్నారు. ఆనాటి హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ, మరాఠ్వాడా, కర్ణాటక ప్రాంతాల్లో ఇంకా ఫ్యూడల్ పాలన కొనసాగుతోంది. ఒకవైపు దేశ్ముఖ్, జాగీర్దార్, దొరల వెట్టి చాకిరిలో గ్రామీణ ప్రజానీకం మగ్గిపోతుంటే, మరోవైపు నిజాం అండతో రజాకార్లు చెలరేగిపోయారు.. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. గ్రామాలపై పడి ప్రజలను దోచుకొని, హత్యాకాండను కొనసాగించారు. నిజాం ప్రోద్బలంతో రజాకార్ల నాయకుడు కాశీం రజ్వీ ఢిల్లీ ఎర్రకోటపై అసఫ్ జాహీ పతాకాన్ని ఎగురేస్తానని విర్ర వీగాడు.. ఇలాంటి పరిస్థితిలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, హైదరాబాదు సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ ఆలీ ఖాన్ నుంచి విముక్తి కోసం సంస్థాన ప్రజలు 1946 నుంచి 1948 మధ్య వీరోచిత పోరాటం చేశారు. దీన్నే తెలంగాణ విమోచనోద్యమంగా పిలుస్తారు. రెండు వందల సంవత్సరాల దోపిడి, అణిచివేతకు నలభై ఏడు సంవత్సరాల తిరుగుబాటు, సాయుధ పోరాటం ఒక దశ మాత్రమే. వివిధ సంఘాల, పార్టీల, ప్రజాస్వామికవాదుల, రచయితల, ప్రజల సంఘటిత క్రమ-పరిణామ పోరాటమది.

హైదరాబాదు సంస్థానంలో ప్రస్తుత తెలంగాణాతో పాటు మరాఠ్వాడ (మహారాష్ట్ర), బీదర్ (కర్ణాటక) ప్రాంతాలు ఉండేవి. 3 భాషా ప్రాంతాలకు చెందిన మొత్తం 16 జిల్లాలకు గాను 8 జిల్లాలు తెలంగాణా ప్రాంతానికి చెందినవి కాగా, మరాఠా, కన్నడ ప్రాంతాలకు చెందినవి 8 జిల్లాలుండేవి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా నిజాం సంస్థానంలోని ప్రజలకు మాత్రం స్వాతంత్ర్యం లేకపోవడాన్ని ఇక్కడి ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. దేశమంతటా స్వాతంత్ర ఉత్సవాలతో ప్రజలు ఆనందంతో గడపగా, నిజాం సంస్థాన ప్రజలు మాత్రం నిరంకుశ బానిసత్వంలో కూరుకుపోయారు. హైదరాబాదు రాజ్యాన్ని పాలిస్తున్న ఏడవ నిజామ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ రాజ్యాన్ని సొంతం చేసుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తూ రజాకార్లను ఉసిగొల్పాడు. నిజాంకు అండగా ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు గ్రామాలపైబడి దోపిడిచేయడం, ఇండ్లు తగలబెట్టడం నానా అరాచకాలు సృష్టించారు. స్టేట్ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ, ఆర్యసమాజ్ తమ తమ మార్గాల్లో పోరాటాన్ని చేపట్టాయి. ఈ సంస్థలన్నింటినీ నిషేధించాడు ఉస్మాన్ అలీఖాన్. భారత దేశ నడిబొడ్డున క్యాన్సర్ కణితిలా మారిన హైదరాబాద్ సంస్థానంపై చర్య తీసుకోక తప్పదని నాటి హోం మంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ నిర్ణయించుకున్నారు. పరిస్థితిని ముందే ఊహించిన నిజాం నవాబు పాకిస్తాన్ సాయం కోసం వర్తమానం పంపడంతో పాటు, ఐక్యరాజ్య సమితిని ఆశ్రయించాడు. ఈ పరిణామాల నేపథ్యంలో 1948 సెప్టెంబరు 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది. దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారు. ఆ తర్వాత సెప్టెంబరు 17న నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన చేశారు. ఈ విధంగా హైదరాబాద్ వాసులకు స్వాతంత్ర్యం వచ్చింది. హైదరాబాదు రాష్ట్రం ఏర్పడింది. అందుకే సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా పాటిస్తారు.

రాచరిక వ్యవస్థ నుండి తెలంగాణ సమాజం ప్రజాస్వామిక వ్యవస్థలోకి వచ్చి 76 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఉద్యమ పోరులో అసువులు ధారపోసిన వీరులకు కన్నీటి వందనాలతో...

**చెరుపల్లి నాగేశ్వరరావు, నిజం చెపుతాం న్యూస్ రిపోర్టర్**

## గ్రామపంచాయతీలలో నిధులు నిల్లు.. కార్యదర్శి జేబులు గుల్ల



వలిగొండ సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం)

గ్రామ పంచాయతీలలో సర్పంచుల పదవీకాలం ఫిబ్రవరి 2తో ముగిసిన నుండి గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారుల పరిపాలనలో క్షేత్ర స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ఆర్థికంగా మానసికంగా అనేక కష్టాలు పడుతూ గ్రామపంచాయతీలలో పరిపాలనను అందిస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారు. ఇదిలా ఉంటే గ్రామపంచాయతీ అకౌంట్ లలో డబ్బులు లేక పంచాయతీ కార్యదర్శులు అప్పులు చేసి వడ్డీలకు డబ్బులు తెచ్చి జిల్లాలో 421 గ్రామపంచాయతీ లను నడుపుతున్నారు. గత 6 నెలల నుండి 15వ ఆర్థిక సంఘం నిధులు రాక అలాగే సుమారు 20 నెలల నుండి గ్రామపంచాయతీలకు రావాల్సిన రాష్ట్ర గ్రాంట్స్ కూడా రాకపోవడంతో ట్రాక్టర్ ఈఎంఐ లు, రోజువారి ట్రాక్టర్ డీజిల్, ట్రాక్టర్ రిపేర్లు చేయుటకు, సానిటేషన్ నిర్వహణకు, మోటార్ రిపేర్లు, వీధి దీపాల నిర్వహణకు, సిబ్బంది వేతనాలకు, ఫాగింగ్ చేయుటకు, వాటర్ ట్యాంకుల నిర్వహణ వీటన్నింటికి పంచాయతీ కార్యదర్శులు స్వంతంగా గ్రామపంచాయతీ కోసం అప్పులు చేసి గ్రామాలలో పాపరిపాలన అందిస్తున్నారు. నెలకొకసారి వచ్చే జీతాలను ఇటు గ్రామపంచాయతీకి కుటుంబ పోషణకు ఎటు సరిపోకుండా ఆర్థికంగా కార్యదర్శులు కుదేలైతున్నారు. తాజా మాజీ సర్పంచ్లు కూడా మేము ఖర్చు పెట్టిన డబ్బులను వెంటనే చెల్లించాలని కార్యదర్శులపై ఒత్తిడి తెస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్ల నిధులని విడుదల చేసి కార్యదర్శులను ఆర్థిక కష్టాల నుంచి విముక్తి కలిగించాలని ప్రతి పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా ఎడ్ల రమేష్ కుమార్ నియామకం



మిర్యాలగూడ సెప్టెంబర్ 16 (నిజం న్యూస్)

భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎడ్ల రమేష్ కుమార్ నియమించడం జరిగింది. ఈ నియామకం తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి మరింత బలం చేకూర్చే విధంగా ఉందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ నియామకానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ (మాజీ ఎమ్మెల్యే) కు రమేష్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ, "పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఎస్సీ వర్గాల అభివృద్ధికి పాటుపడతాను. పార్టీ మార్గదర్శక ప్రణాళికలను ప్రజలకు చేరువ చేస్తానని" హామీ ఇచ్చారు. కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ, రమేష్ నియామకం బీజేపీ ఎస్సీ మోర్చాలో మరింత చైతన్యం తీసుకువస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ వర్గాల సమస్యలను పరిష్కరించడంలో రమేష్ కుమార్ కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నియామకంతో బీజేపీ కార్యకర్తలు ఉత్సాహభరితంగా ఉన్నారు.

## సాయుధ పోరాట చరిత్ర వక్రీకరణను తిప్పికొట్టండి -సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగన్న..



మిర్యాలగూడ సెప్టెంబర్ 16 (నిజం న్యూస్)

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా, నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సాయుధ పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగన్న మాట్లాడుతూ, సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు. జూలకంటి రంగన్న మాట్లాడుతూ, "తెలంగాణ సాయుధ పోరాటం భారత స్వాతంత్ర్య పోరాటానికి ప్రధాన మూలస్థంభం. ఈ పోరాటంలో రైతులు, కార్మికులు, పేద ప్రజలు పాల్గొని నిజాం శాసనాన్ని తిప్పికొట్టారు. కానీ ఈ చరిత్రను కొన్ని వర్గాలు వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నాయి. సాయుధ పోరాటంలో పేదల అణచివేతను అరికట్టేందుకు, వారి హక్కులను సాధించేందుకు రైతులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. ఈ పోరాటంలో మహిళల భాగస్వామ్యం కూడా ఎంతో విలువైనది," అని చెప్పారు.

ఆయన ఇంకా మాట్లాడుతూ, "సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించేందుకు ఏయే ప్రయత్నాలు జరిగితే వాటిని తిప్పికొట్టడం మన బాధ్యత. నిజమైన చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలి. ఈ పోరాటం ద్వారా సార్వజన హక్కులు, సమానత్వం, న్యాయం వంటి అంశాలు ముందుకు వచ్చాయి. మన ఉద్యమాలు ఇంకా కొనసాగించాల్సిన అవసరం ఉంది," అని పేర్కొన్నారు.

కార్యక్రమంలో పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యం

ఆలేరు సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం)

భారతీయ జనతా పార్టీ తోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలను పాక గ్రామం సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చాక పేద మధ్యతరగతి ప్రజల కోసం దేశ ప్రధాని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాడన్నారు. రైతులకు పెట్టుబడి సాయం సంవత్సరానికి 6000 రూపాయలు బ్యాంకు ఖాతాల్లో వేస్తున్నారు. ఎరువులు, విత్తనాలకు సబ్సిడీ అందిస్తున్నారు. అదేవిధంగా పంట బీమా, పేద ప్రజల ఆరోగ్యం కోసం 5 లక్షల వరకు ఆయుష్మాన్ భారత్ కార్డులను అందిస్తున్నారు. ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్నారు. కరోనాతో ప్రపంచంలోని అన్ని దేశాలు ఆర్థిక మాధ్యంతో కొట్టుమిట్టాడుతుంటే మన దేశం మాత్రం ఆర్థిక పురోగతి సాధించి 5 స్థానంలో నిలిచిందన్నారు. అనంతరం పలువురికి బిజెపి సభ్యత్వ నమోదు కార్డులను అందించారు. ప్రపంచంలోనే ఎక్కువమంది సభ్యత్వాలు ఉన్న అతిపెద్ద పార్టీగా బిజెపి పార్టీ అవతరించిందన్నారు. బిజెపి సభ్యత్వ నమోదులో ఇప్పటికే గిన్నిస్ బుక్ లోకి ఎక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్ ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీను, జిల్లా నాయకులు భోగ శ్రీనివాస్, కుమ్మరిండ్ల లక్ష్మి, కామెటీ కారి కృష్ణ, తెరాల శంకర్, తండ ప్రశాంత్, సురేందర్ రెడ్డి, నాయకులు మాసాపేట రాజు మిట్టపల్లి భాస్కర్ గౌడ్, నేరెళ్ల రాజు, కృష్ణ హరి, ములుగు రాజు, అంకం రాజు, వడ్డేపల్లి కిషన్, శంకర్ ,మధు, సతీష్ గౌడ్, సోమిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకటేష్, స్వామి, శ్రీను, శ్రీకాంత్, పరశు రాములు, భాను, అమరేందర్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి సబ్సిడీ బాండ్ పేపర్ల పంపిణీ



అల్వాల రమేష్ గౌడ్

చింతపల్లి సెప్టెంబర్ 16నిజం చెపుతాం.

మండల పరిధిలోని మోదుగుల మల్లేపల్లి గ్రామంలో ఆరు గ్యారెంటీ లలో మహాలక్ష్మీ పథకంలో భాగంగా గౌరవ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆద్వర్యంలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ లబ్దిదారులకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ నుండి వచ్చిన సబ్సిడీ బాండ్ పేపర్లను రేషన్ షాపు ద్వారా లబ్దిదారులకు గ్రామ ప్రజల తో కలిసి అందజేసే కార్యక్రమంలో పాల్గొన్న మోదుగుల మల్లేపల్లి అల్వాల రమేష్ ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ తోకల లింగయ్య, వనం వెంకటయ్య, యాదయ్య, తోకల సైదులు, కొలుకులపల్లి రాములు, మునగాల శంకరాచారి, గండు వెంకటేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు....

## మునుగోడు నియోజకవర్గంలో రోడ్లపై అధికారులతో సమీక్ష



మునుగోడు సెప్టెంబర్ 16 (నిజం న్యూస్): ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్మిస్తున్న రోడ్ల పురోగతిపై రోడ్లు మరియు భవనాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు పట్టణంలోని రోడ్డు వెడల్పు పనులు, కచలాపురం కిష్టాపురం రోడ్డు పనులు, మునుగోడు నాంపల్లి రోడ్డు పనులు, నాంపల్లి సాగర్ రోడ్డు వరకు జరిగే పనులు, కనగల్ మాల్ రోడ్డు మరమ్మతుల పనుల పై ఈ సమావేశంలో చర్చించారు... త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని... నిర్మాణం జరిగేటప్పుడు ఏవైనా సమస్యలు వస్తే నా దృష్టికి తీసుకురావాలని ఆ సమస్యల ను ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు... అక్కడక్కడ బిట్ల వారీగా చేపట్టిన రోడ్డు మరమ్మతు పనుల ను అడిగి తెలుసుకున్నారు... వెంటనే సంబంధిత కాంట్రాక్టర్లకు ఫోన్ చేసి త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.. ఈ సమావేశంలో నల్గొండ ఆర్ అండ్ బి ఎస్ ఈ. సత్యనారాయణ రెడ్డి, డి ఈ సుధాకర్ రెడ్డి, ఏఈ శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు...

## గ్రామంలో బెల్ట్ షాపులను నిర్మూలించిన కమిటీకి సన్మానం



వెంటనే గ్రామాభివృద్ధికి పది లక్షల నిధులు మంజూరు చేసిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

మునుగోడు సెప్టెంబర్ 16 (నిజం న్యూస్): మునుగోడు మండలం గుండ్లోరిగూడెం గ్రామంలో బెల్ట్ షాపు నిర్మూలించిన నిర్వాహకురాలకు సన్మానించి, (వి డిసి) విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులను అభినందించిన మునుగోడు శాసనసభ్యులు శ్రీ.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

వెంటనే పది లక్షల అభివృద్ధి నిధులు మంజూరు

మునుగోడులోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మునుగోడు మండలం గుండ్లోరిగూడెం గ్రామంలో గౌరవ ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు బెల్ట్ షాపులను సంపూర్ణంగా నిర్మూలించినందుకు గాను ఆ గ్రామంలోని కమిటీ సభ్యులను అభినందించారువెంటనే గ్రామాభివృద్ధికి 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు...

బెల్ట్ షాప్ నిర్మూలించినందుకు తనకు ఏదైనా ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యే ని కోరగానే వెంటనే బ్యాంకు అధికారులతో మాట్లాడి ఆమెకు బర్ల లోను రు.లక్ష రూపాయలు మంజూరు చేయాలని ఆదేశించారు జమస్తాన్ పల్లి ఎక్స్ రోడ్ నుండి గుండ్లోరిగూడెం వరకు బీడీ రోడ్డును త్వరలో పనులు ప్రారంభించాలని వినతి పత్రం అందజేసిన విడిసి కమిటీ సభ్యులు త్వరలోనే పనులు ప్రారంభిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన వీడీసీ కమిటీ సభ్యులుఈ సన్మాన కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు జంగిలి నాగరాజు, బొల్లం మహేష్, వర్రె సింహాద్రి, మరియు తదితరులు పాల్గొన్నారు...

## టిపిసిసి అధ్యక్షుడిగా మహేశ కుమార్ గౌడ్‌కు అభినందనలు

**-పోల గాని వెంకట్ గౌడ్**



మిర్యాలగూడ సెప్టెంబర్ 16(నిజం న్యూస్ ). గత నాలుగు దశాబ్దాలుగా పదవి ఉన్న లేకున్నా, కాంగ్రెస్ పార్టీ కోసం విద్యార్థి దశ నుంచి అనుబంధ విభాగంలో కార్యకర్తగా సేవలు అందించిన మహేశ్ కుమార్ గౌడ్‌కు టిపిసిసి అధ్యక్ష పదవి రావడం గర్వకారణమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పోలగాని వెంకట్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిసి, హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. వెంకట్ గౌడ్ మాట్లాడుతూ, "పీసీసీ చీఫ్ పదవిని బీసీలకు కట్టబెట్టడం పెద్ద గౌరవం. రాహుల్ గాంధీ బీసీ ఆకాంక్షలను గౌరవించి, సామాజిక సమీకరణలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇది బీసీ సమాజం తరపున రాహుల్ గాంధీ కి, మల్లికార్జున ఖర్గే కి కృతజ్ఞతలు తెలియజేయాల్సిన సమయం," అని పేర్కొన్నారు. తన మాటలను ముగిస్తూ, బడుగు బలహీన వర్గాలకు చెందిన మహేశ్ కుమార్ గౌడ్ పిసిసి స్థాయికి చేరుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు.



# శివాలయంలో శివుడికి ప్రత్యేక పూజలు అభిషేకాలు..



**ఆలయ పూజారి శివయ్య అయ్యగారు ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల 16(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని శివాలయంలో ఈరోజు సోమవారం సందర్భంగా శివుడికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసిన ఆలయ పూజారి శివయ్య గారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 18 వ తేదీన పెంచికల దిన్నె చెరువు సభ్యుల సర్వసభ్య సమావేశానికి సభ్యులంతా హాజరవ్వాలి



నేరేడుచర్ల 16 /నిజం చెపుతాం న్యూ:

నేరేడుచర్ల మండలం పెంచికల దిన్నె చెరువు సొసైటీ సభ్యులు ఈరోజు సమావేశం అయినారు ఇట్టి సమావేశానికి అధ్యక్షుడిగా ఇంజమూరి వెంకటయ్య వహించినారు. సమావేశంలో చెరువు యందు చేప పిల్లలను సంఘం తరుపున పోసి పెంచాలని సభ్యుల అభిప్రాయం తెలిపారు. గత కొన్ని యేండ్ల నుండి చెరువును కాంట్రాక్టర్లకు ఇవ్వడం వలన చేపలు పట్టుకోవడమే గానీ మత్స్య శాఖకు చెల్లించాల్సిన లీజు చెల్లించక పోవడం మరియు పలువురు కాంట్రాక్టర్లు వారి మధ్య వివాదాలు రాడంతో సొసైటీ ఐక్యతను విచిన్నం చేయడం వల్ల పలురకాలుగా సంఘ సభ్యులు నష్టాలకు గురగు చున్నందున పేద మత్స్య కారులమైన మనమే చేప సంపదను పెంచుకోవాలని సభ్యులంతా ఏకాభిప్రాయానికి వచ్చినారు . ఇట్టి ఆలోచన విషయమై సమావేశానికి సొసైటీ పూర్తి స్థాయి సభ్యులందరూ హాజరై ఆమోదం తెలుపుట కొరకు 18 వ తేదీ బుధవారం రోజున పెంచికల్ దిన్న ఊర చెరువు సభ్యులంతా హాజరు కావాలని తీర్మాణించినారు. ఇట్టి సమావేశంలో సిరికొండ నాగయ్య , యడవెల్లి కొట్టు రాములు , వగ్గు దేవయ్య , పగిడి పీరయ్య , సిరికొండ మట్టయ్య , సిద్దపంగ సోమయ్య , యడవల్లి చంద్రయ్య , వలదాసు బాబు , బుర్రి సైదులు , గుండు సత్యం , ఆవుల భిక్షం , షేక్ సైదా , కొత్తపల్లి రాములు , రాచూరి సురేష్ , కుక్కడపు రామారావు , యామగాని వెంకట రమణ , నాగయ్య , నరేష్ , సతీష్ , సిరికొండ రాము , యడవెల్లి పెద రాములు యడవెల్లి శ్రీను , బాలకృష్ణ , బాలరాజు శ్రీరాములు వలదాసు సునీల్ యడవెల్లి అరుణ్ ఇంజమూరి హరీష్ సిద్దపంగ నవీన్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో కాన్వాసింగ్ అసోసియేషన్ కోదాడ వినాయకుని లడ్డు పాట

- **రూ.1,15,116 లకు పాడి కైవసం చేసుకున్న న్యూ షిరిడి లారీ సప్లై ఆఫీస్ యజమానులు పిన్నపు రెడ్డి వీరారెడ్డి, కంబాల వీరబాబు-**
- **విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరి పై ఉండాలి-**
- **మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్-**



కోదాడ, సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం)

ప్రతీ ఏడాది కోదాడ కాన్వాసింగ్ అసోసియేషన్ వినాయకుని లడ్డు పాట కోదాడ ప్రాంతం లో రికార్డు స్థాయిలో ఉంటుంది. కాగా ఈ ఏడాది కూడా ఆ రికార్డు ను నిలబెట్టుకుంది.సోమవారం నిమజ్జనం సందర్భంగా కమీటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాట లో న్యూ షిరిడి లారీ సప్లై ఆఫీస్ కోదాడ యజమానులు పిన్నపు రెడ్డి వీరారెడ్డి,కంబాల వీరబాబు లు 252 కేజీల లడ్డూను, రూ.1,15,116లకు పాడి చేజిక్కుంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ లడ్డు ను పాడిన యజమానులకు అందజేసి అభినందించి మాట్లాడారు. ప్రతీ కార్యక్రమాన్ని విఘ్నేశ్వరుని పూజ తోప్రారంభిస్తామన్నారు.విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగాఉండాలన్నారు.లోక కళ్యాణం కోసం కాన్వాసింగ్ అసోసియేషన్ నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు అభినంద నీయం అన్నారు. ఈ సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో లో మాజీ ఎమ్మెల్యే ను ,లడ్డు పాట దక్కించుకున్న యజమానులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధికి పెట్టుబడులు పెట్టి అభివృద్ధి పనులు చేసిన బిల్లులు ఇప్పించండి మాజీ సర్పంచ్ ల ఆవేదన



పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 16 నిజం చెపుతాం:

పల్లెల అభివృద్ధికి పెట్టుబడులు పెట్టి డ్రైనేజీ కాలువలు, సీసీ రోడ్లు, పల్లెల్లో పలు అభివృద్ధి కార్యక్రమా లు చేపట్టిన మాజీ సర్పంచులు అసలు విషయంలోకి వెళితే మాజీ సర్పంచులు గత ప్రభుత్వంలో పెట్టుబడులు పెట్టి పల్లెల్లో లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు పలువురు సర్పంచులు చూపిస్తున్నారు. పెన్ పహాడ్ మండల కేంద్రంలో సోమవారం పలు గ్రామాల సర్పంచులు నిజం న్యూస్ తో మాట్లాడుతూ చిన్న గ్రామపంచాయతీ నుండి పెద్ద గ్రామపంచాయతీ వరకు మండలములో 29 గ్రామపంచాయతీలలో 5 లక్షల నుండి 15 లక్షలు 20 లక్షలు 30 లక్షల వరకు పెట్టుబడులు పెట్టి అభివృద్ధి పనులు చేస్తే గతం లో అధికారంలో ఉన్న ప్రభుత్వం శాసనసభ ఎన్నికల్లో పరాజయం కావడం వలన సర్పంచులు పలు రకాల అభివృద్ధి పనులకు పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో ఆవేదన చెందుతున్నామని అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నా మాజీ సర్పంచులకు పెండింగ్ లో ఉన్న బిల్లులు ఇస్తుందని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నామని మాజీ సర్పంచులు అన్నారు. సర్పంచులు వడ్డీలకు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపట్టినామని పది లక్షలు వడ్డీకి తెస్తే నెలకు 20 వేల రూపాయల వడ్డీ అవుతుందని మాజీ సర్పంచ్ ల జీవితాలు ఆగమన గోచరంగా తయారయ్యాయని వారు ఆవేదనను వెలిబుచ్చినారు. అప్పులు ఇచ్చినవారు సంవత్సరాలు గడుస్తున్నందువలన అప్పులు ఇచ్చినవారు నిలదీసే అవకాశాలు ఉన్నాయని దయా గుణంతో నేటి ప్రజా ప్రతినిధులు పాలకులు మాజీ సర్పంచుల ఆవేదనను అర్థం చేసుకొని దయచేసి బిల్లులు వెంటనే విడుదల వేయాలని పలువురు సర్పంచులు ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు....

# తెలంగాణ నాటక సమాజాల సమైక్య సూర్యాపేట జిల్లా కార్యనిర్వాహణ ప్రధాన కార్యదర్శిగా ధనియాకుల వెంకటేశ్వర్లు



పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 16 నిజం చెపుతాం :

తెలంగాణ నాటక సమాజాల సమైక్య సూర్యాపేట జిల్లా కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శిగా పెనపహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ధనియాకుల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ నాటక సమాజాల సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సంఘము ఎన్నికల అధికారి పులి కృష్ణమూర్తి తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆదివారం కిరాణా ఫాన్స్ మర్చంట్ కళ్యాణ మండపంలో తెలంగాణ నాటక సమాజాల సమైక్య జిల్లా కమిటీ ఎన్నికలు జరిగాయి ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాటక సమాజాల సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మారి వెంకటేశ్వర్లు, బక్క పిచ్చయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి గుంటి పిచ్చయ్య, నల్లగొండ జిల్లా కోశాధికారి పుల్లభట్ల లక్ష్మీనారాయణ శర్మ, ఆ సంఘం నూతన జిల్లా అధ్యక్షుడు గిలకత్తుల పుల్లయ్య గౌడ్ , బాశ పల్లి యాదగిరి, దాసరి సత్యం, తదితర జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ది కోదాడ మెకానికల్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

కోదాడ, సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం)



కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ నందు గల ది కోదాడ మెకానికల్ యూనియన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద సోమవారం నిమజ్జనం సందర్భంగా భారీగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, సీనియర్ నాయకులు గుళ్లపల్లి సురేష్ లు అన్నదానాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆటో మెకానికల్ యూనియన్ ఆధ్యాత్మిక కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తానన్నారు గణేష్ నిమజ్జనం శాంతియుతంగా నిర్వహించుకోవాలని కోరారు. కోదాడ పట్టణ సీఐ రాము మాట్లాడుతూ ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా గణేష్ నిమజ్జనం శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్, సీనియర్ నాయకులు యర్నేని బాబు,టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీ నారాయణ రెడ్డి, ముత్తవరపు పాండురంగారావు, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు స్థానిక కౌన్సిలర్ కర్రీ శివ సుబ్బారావు, సీనియర్ నాయకులు సరోజ శ్రీనివాస్, మేళ్లచెరువు హనుమంతరావు, రాజా, రమేష్, కొమ్మినేని నాగేశ్వరరావు, ఎల్లయ్య కమలాకర్ చలిగంటి శ్రీను భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ..

**నెమ్మాది వెంకటేశ్వర్లు సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు**



పెన్ పహాడ్, సెప్టెంబర్16( నిజం చెపుతాం )

తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరిస్తున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు..శనివారం రాత్రి భక్తాలపురం లో జరిగిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా అమర వీరుల స్థూపాల దగ్గర కొవ్వొత్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు...ఈ సందర్భంగా సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూల దండ వేసి జోహార్లు అర్పించారు...

ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఒక చరిత్ర ఉంది... భూమీ కొరకు భుక్తి కొరకు నైజాం నవాబుల పీడ విరగడానికి కమ్యూనిష్టు పార్టీ నాయకత్వం లో సామాన్యులు, రైతులు ఆయుధం పట్టి సమర శీలంగా పోరాడి లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచి దొరల ఏలుబడిలో నాలుగు వేల గ్రామాలను గ్రామ స్వరాజ్యాలు నిర్మించి నాలుగు వేల మంది అమరుల ప్రాణ త్యాగాలు చేశారన్నారు...ఆ పోరాటం లో హిందువులు, ముస్లిములు అనేది లేకుండా కుల మతాలకు అతీతంగా ప్రజలు కలసి కట్టుగా పోరాడి తెలంగాణాన్ని విముక్తి చేశారన్నారు... ఆ పోరాటానికి సంబంధం లేని బీజేపీ వాళ్ళు హిందువులు కలసి ముస్లిం రాజు కు వ్యతిరేకంగా పోరాడారని అందువల్ల అది ముస్లిముల మీదా హిందువులు సాధించిన విజయమని బీజేపీ తప్పుడు ప్రచారం చేయడం సిగ్గు చేటు అన్నారు... తెలంగాణ గ్రామ సీమల్లో ఉన్న ముస్లిములు తమ ఆత్మ అభిమానం కొరకు బందగి లాంటి ముస్లిం సామాన్య రైతు భూస్వాముల కుట్రకు బలి అయ్యారనీ నెమ్మా ది అన్నారు...

సాయుధ పోరాటానికి మతం రంగు పూయడం అవివేకమని అయన అన్నారు..భక్తాలాపురం లో చింతం సోమయ్య, నీలాల పెద్ద చంద్రయ్య,గౌని మట్టి పల్లి, నల్లపు రామకోటయ్య, ఇరుగు మట్టయ్య, గోపాల్ దాస్ కనకయ్య, నెమ్మాది వెంకయ్య లు పోరాటం లో ఉన్నారని పోరాట అనంతరం నెహ్రూ సైన్యాలు గ్రామాల పై కమ్యూనిష్టు కార్యకర్తలను పట్టు కోని చెట్లకు కట్టేసి కాల్చి చంపారన్నారు.... అనాటి నుండీ ఈనాటి వరకు భక్తాల్లపురాం ఎర్రజెండా పేదల కోసం పోరాడుతుందన్నారు .. అనంతరం సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి శ్రద్ధాంజలి ఘటిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు... ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చింతాం వెంకటేశ్వర్లు,సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి నెమ్మాది పీరయ్య, అడివయ్య, ఇరుగు రమేష్, గోపాల్ దాస్ సైదులు, గ్రామ పెద్దలు నల్లపు రామ్మూర్తి, జుట్టుకొండ గణేష్, చింతము ఉపేంద్ర, నీలాల సతీష్, కిరణ్, ఇరుగు జాని, నెమ్మాది నాగరాజు, పవన్, పసుపులేటి రమేష్, సందీపు, పద్మక్క, రవి, సూరి, సిరవంగి సోమయ్య, సతీష్, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు నాయుడు పై పిచ్చి కూతలుకూసే కౌశిక్ రెడ్డి ఖబడ్దార్ ....

**- టీటీడీపీ నాయకులు పోగుల సైదులు గౌడ్.**




మిర్యాలగూడ సెప్టెంబర్ 16 (నిజం న్యూస్).

తెలంగాణ రాష్ట్రంలో కౌశిక్‌రెడ్డి, గాంధీల మధ్య జరుగుతున్న వివాదాల మధ్యలోకి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు ప్రస్థావన తీసుకొచ్చి నిందలు మోపడం సిగ్గుచేటు. కౌశిక్‌రెడ్డి బుద్ధిహీనతతో, జ్ఞానహీనతతో మాట్లాడడాన్ని టీటీడీపీ రాష్ట్ర నాయకులు పోగుల సైదులు గౌడ్ ఖండించారు.బీఆర్ఎస్ పార్టీ రాజకీయ పబ్బంగడుపుకోవడానికి చంద్రబాబు ప్రస్థావన తీసుకురావడం ఆ పార్టీకి అలవాటుగా మారింది. గతంలో అనేక సందర్భాలలో చంద్రబాబు కి సంబంధంలేని విషయాలలో కూడా చంద్రబాబు పై నిందలు మోపి చంద్రబాబు ప్రతిష్ఠను దెబ్బతీసి, తద్వారా తెలుగుదేశం పార్టీని దెబ్బతీయాలనే నీచ రాజకీయాలు చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. రాష్ట్రాలుగా విడిపోయినా రెండు తెలుగు రాష్ట్రాలు దేశంలో నెంబర్‌వన్‌గా ఉండాలనేదే తెలుగుదేశం పార్టీ విధానం. మా నాయకుడు చంద్రబాబు ఈ విషయాన్నే అనేక సందర్భాలలో చెప్పడం కూడా జరిగింది అంటే నిన్నటి దాకా మీరు జగన్‌మోహన్‌రెడ్డి డైరెక్షన్‌లో పని చేశారా అని ప్రశ్నించారు హైదరాబాద్ సికింద్రాబాద్‌తో పాటు సైబరాబాద్‌ను అభివృద్ధి చేసి మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ దిగ్గజకంపెనీలను హైదరాబాద్‌కు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదే. ఈ విషయాన్ని మీ నాయకుడు కేటీఆర్ గారే ఒప్పుకున్నారు. ఓడిపోయిన బీఆర్ఎస్ నాయకులకు ఇప్పటికీ బుద్ధి రావడం లేదు. ప్రాంతీయ విబేధాలను రెచ్చగొట్టే విధంగా ఇటువంటి చిల్లర మాటలు మరోసారి మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిన్నాం అన్నారు.

# నిమ్మగడ్డ రమేష్ దశదిన కర్మలో పాల్గొని నివాళులు అర్పించిన నల్లమోతు భాస్కర్ రావు



మిర్యాలగూడ, సెప్టెంబర్ 16(నిజం న్యూస్).

మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతి పరిధిలో గల కేశవనగర్‌కు చెందిన నిమ్మగడ్డ రమేష్ ఇటీవలే మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ రోజు ఆయన దశదిన కర్మ కార్యక్రమం వారి స్వగృహంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గారు హాజరై నిమ్మగడ్డ రమేష్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ, “నిమ్మగడ్డ రమేష్ గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబానికి మనోధైర్యం చేకూరాలని ఆశిస్తున్నాను” అన్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండమని సాంత్వన చెప్పారు.ఈ కార్యక్రమంలో బారెడ్డి అశోక్ రెడ్డి, పునాటి లక్ష్మీనారాయణ, చిన్నం రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# రతన్నల అగచాట్లు - శీతల గోదాములు లేక పంటను నిల్వ చేసేందుకు విలవిల



నిజం న్యూస్ (గుంటూరు)16-సెప్టెంబర్

ఉమ్మడి గుంటూరు జిల్లా అనగానే అంతర్జాతీయ ఖ్యాతిని సొంతం చేసుకున్న మిర్చి పంట గుర్తుకువస్తోంది. వచ్చిన దిగుబడులకు గిట్టుబాటు ధరలు లభిస్తే పొలాల వద్ద కొందరు, మరి కొంతమంది గుంటూరు మిర్చి యార్డ్‌లో పంటను విక్రయిస్తారు.

ధరలు ఆశాజనకంగా లేని సమయంలో ప్రైవేట్ శీతల గోదాములలో నిల్వ చేసుకోవాల్సిన పరిస్థితి. పసుపు, మినుము, కందులు పండించే అన్నదాతలదీ ఇదే పరిస్థితి. అయితే నిల్వ చేసేందుకు గోదాములు లేక అన్నదాతలు ఆర్థికంగా విలవిల్లాడిపోతున్నారు.ఉమ్మడి గుంటూరు జిల్లాలో గుంటూరు, నరసరావుపేట, చిలకలూరిపేట, దుగ్గిరాలలో నిర్మాణానికి నిధులు కేటాయించింది. వీటికి సంబంధించి నిర్మాణాలు ప్రారంభమైన తర్వాత అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం అప్పటి వరకు చేపట్టిన పనులు నిలిపివేయాలని ఆదేశించింది. దీంతో గుంటూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో శీతల గోదాముల నిర్మాణం పిల్లర్ల దశలో ఆగిపోయింది.ఒకవైపు పెట్టుబడులు పెరిగి, మరో వైపు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు ఇది మరింత భారంగా మారిందని రైతు సంఘాల నాయకులు మండిపడుతున్నారు. కూటమి ప్రభుత్వమైనా ఆగిపోయిన నిర్మాణాలను పూర్తిచేయాలని కోరుతున్నారు.

# ముంబై నటి కేసులో.. ముగ్గురు సీనియర్ ఐపీఎస్‌లపై సస్పెన్షన్ వేటు



నిజం న్యూస్ (విజయవాడ)16- సెప్టెంబర్

రాష్ట్రంలోని ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది.

ముంబయికి చెందిన సినీ నటి కాదంబరీ జెత్వానీ అక్రమ అరెస్టు వ్యవహారంలో ముగ్గురు అధికారుల ప్రమేయం ఉన్నట్లు పలు అభియోగాలు వచ్చాయి.

ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు, ఐపీఎస్ అధికారి విశాల్‌గున్ని, విజయవాడ మాజీ సీపీ కాంతిరాణాలను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. ఈ మేరకు కాదంబరి జత్వానీ కేసులో ముగ్గురు %ఖూా%లను సస్పెండ్ చేసింది రాష్ట్ర ప్రభుత్వం.జీఓ నెంబర్ 1590, 1591, 1592 లను కాన్ఫిడెన్సియల్ స్టేటస్ లో ఉంచింది.ఈ కేసులో సాక్షులు, సహచరులను ప్రభావితం చేయగల సామర్థ్యం వీరికి ఉందని, ఆధారాలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారని, అందులో భాగంగా ముంబయికి కూడా వెళ్లారని పేర్కొన్నారు. డీజీపీ నివేదికను పరిగణనలోకి తీసుకొని, ముగ్గురిని సస్పెండ్ చేస్తూ సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదివారం వేర్వేరు ఉత్తర్వులిచ్చారు. ప్రభుత్వ అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లొద్దని వీరిని ఆదేశించారు.

# గుంటూరు మిర్చియార్డుకు సోకిన అవినీతి వైరస్...రైతన్న ల కష్టం..సంవత్సరం కి కోట్లలల్లో.. పెద్దల జేబుల్లోకి..



నిజం న్యూస్ (గుంటూరు )16-సెప్టెంబర్

ఆసియాలోనే అతి పెద్దదిగా పేరున్న గుంటూరు మిర్చి యార్డును కొందరు గత నేతలు, ఆ పార్టీ విధేయ అధికారులు అవినీతి వైరస్‌లా పట్టి పీడిస్తున్నారు.

మార్కెట్ సెస్, జీఎస్?టీ, 'జీరో', కటింగ్, బిల్ టు బిల్ రూపాల్లో యార్డు ఆదాయానికి రూ. 700 కోట్ల రూపాయలకు పైగా గండి కొట్టారు. అందులో అధికారులు, సిబ్బంది కలిసి రూ. 150 కోట్ల వరకు దండుకున్నట్లు విజిలెన్స్ విచారణలో వెలుగు చూసింది.క్వింటాకు రూ. 20 వేల చొప్పున కొనుగోలు చేస్తే బిల్లుల్లో మాత్రం 10వేల చొప్పున కొన్నట్లుగా చూపిస్తారు. దీని పేరే కటింగ్ ఇలా ఏడాదికి క్వింటాకు రూ.10 వేల చొప్పున ఐదేళ్లలో రూ. 50 కోట్లకు పైగా గండికొట్టారు. సహకరించిన యార్డు యంత్రాంగానికి బస్తాకు 4, వేమెన్లకు 6 రూపాయల చొప్పున వ్యాపారులు ముట్టజెప్తున్నారు. ఒకరి పేరుతో లైసెన్సు ఉంటే దానిపై మరొకరు లావాదేవీలు చేయడమే 'బిల్ టు బిల్' అందులోనూ పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారు.' -మన్నవ సుబ్బారావు, మిర్చియార్డు మాజీ ఛైర్మన్.

# అనంతపురంలో క్రికెటర్లు ఫుడ్ మెనూ ఇదే!



నిజం చెబుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 16:

అనంతపురంలో ఉంటున్న భారత క్రికెటర్లు ఆంధ్ర ఇడ్లీ రుచి చేస్తున్నారు. టమాటా బాత్, సాంబార్ ఇడ్లీ ని ఇష్టంగా తింటున్నారట. కోడిగుడ్డు,బ్రెడ్ ఆమ్లెట్, మొలకెత్తిన పెసలు, శెనగలు వంటివి అల్పాహారంలో తీసుకుంటున్నారు. మధ్యాహ్నం, రాత్రి మూడు రకాల చికెన్ వంటలను మెనూలో ఉంచగా క్రికెటర్లు మటన్ బిర్యానీకి దూరంగా ఉంచారు. లేయర్లు ఉదయం 8 లోపలే టిఫిన్ చేసి గ్రౌండ్ కు వెళ్తున్నట్లు బీసీసీఐ అధికారులు తెలిపారు.

# అనంతపురం వారం సంతలో భారీ ఆదాయం




నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 16:

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వారం సంతలు జోరుగా సాగుతున్నాయి. గొర్రెలు, మేకలు, పశువులను పెద్ద సంఖ్యలో తీసుకొచ్చారు. శనివారం ఆదివారాలు రెండు రోజులుగా యాడ్ అంతా వ్యాపారులు, రైతులతో కిక్కిరిసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ సంత జరిగింది. వారం సంతలో మొత్తం రూ 4,30,075ల ఆదాయం వచ్చింది. అందులో గొర్రెలు,మేకల సంతలో రూ 2,67,724, పశువుల సంతలో రూ 1,62,350 ఆదాయం వచ్చిందని మార్కెట్ అధికారులు తెలిపారు.

# భక్తి శ్రద్దలతో మీలాద్ ఉన్ నబి



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)16- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణ పరిధిలోని డఫ్పేటలో గలమార్కెట్ పిరానే పీర్ గౌసే ఆజం జండా చెట్టు దగ్గర సోమవారం ఉదయం11గంటలకు మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజుసందర్భాన్ని పురస్కరించుకొని మిలాద్-ఉన్-నబీ పండుగనుఅత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాజెండాచెట్టు స్వామి భక్తుడు సేవకుడు ఎక్స్ ఆర్మీ జైనుల్లా మాట్లాడుతూమహమ్మద్ ప్రవక్త సమస్త మానవాళికి అందించిన బోధనలుఅమూల్యమైనవన్నారు.ఈ పండుగను నమస్త మానవాళి

భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుం టారన్నారు. ఇస్లాం అంటే పేదవారిఆకలి తీర్చడానికి సహాయం చేయడమేనన్నారు.ప్రతి ఒక్కరిలో సోదర భావం,ధర్మచింతన ఉండాలనిఆయన బోధనలుతెలుపుతాయన్నారు. తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకుపంచాలని,మనిషిలో దానగుణాన్ని పెంచి, తోటివారి పట్ల సభ్యతగాఎలాప్రవర్తించాలో తెలియజేశారన్నారు. మిలాద్-ఉన్-నబీసందర్భంగా జెండాచెట్టు వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమంజరిగింది. ఈ కార్యక్రమంలో జెండా చెట్టు అన్న ప్రసాదకార్యక్రమానికి సహకరించిన దాతలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునాజెండా చెట్టు భక్తుడు, సేవకుడు, ఎక్స్ ఆర్మీ సయ్యద్ జైలబ్దిన్‌కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అన్నప్రసాద కార్యక్రమంలో 1500మంది పేదలకు అన్న ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి కుల మత బేధం లేకుండా సహకరించినవారందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.

# పొన్నూరు పట్టణంలోని ప్రభుత్వ మద్యం దుకాణంలో చోరీ...




నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి )16-సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు వెనుక వైపునుంచి షాపు లోకి ప్రవేశించిన దొంగలు.

లాకర్ లో ఉన్న నాగదును దొంగలించిన దొంగలు. రెండురోజులు బ్యాంకులకు సెలవు కావటంతో మూడురోజుల మద్యం అమ్మిన నగదును లాకర్లో ఉంచిన సిబ్బంది. ఈ రోజూ ఉదయం షాప్ ఓపెన్చెయగా గొంగతనం జరిగినట్టు గుర్తించిన సిబ్బంది.పొన్నూరు టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సిబ్బంది.దొంగలించిన సొమ్ము సుమారు 10 లక్షలు దాక ఉండవచ్చుని అనుమానం.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు

పార్వతీపురం, సెప్టెంబర్ 16(నిజం చెపుతాం ప్రతినిధి) : స్వచ్ఛ భారత్ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛతా హి సేవ 2024 నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. మహాత్మా గాంధీ వారసత్వాన్ని గౌరవిస్తూ, స్వచ్ఛతను మన జీవన విధానంగా మార్చుకునేలా సమష్టిగా ముందడుగు వేయవలసిన అవశ్యకత ఉందన్నారు. ఈ మేరకు సోమవారం సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వచ్ఛభారత్ మిషన్ పదో వార్షికోత్సవం, స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం ఏడు వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచి పోతుందన్నారు. మహాత్ముడి జయంతి వేళ ప్రతి సంవత్సరం అక్టోబర్ 2వ తేదీని స్వచ్ఛ భారత్ దివస్‌గా పాటిస్తున్నామని ఆయన గుర్తు చేశారు."స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛత" ఇతివృత్తంగా స్వచ్ఛతా హి సేవ 2024ను నిర్వహించుకోవడం జరుగుతోందని ఆయన వివరించారు. జిల్లా అంతటా పరిశుభ్రతకు సంబంధించిన కార్యకలాపాల్లో సమష్టి కార్యాచరణ, పౌరులలో భాగస్వామ్య స్ఫూర్తిని పునరుద్ధరించటమే ధ్యేయంగా ముందడుగు వేయాలని ఆయన సూచించారు. సమాజం మొత్తాన్ని భాగస్వాములను చేసేలా పక్షం రోజుల పాటు మూడు ప్రధాన అంశాలపై ఆధారపడి కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు.

స్వచ్ఛతా కీ భాగీదారి విభాగంలో తగిన ప్రచారంతో ప్రజల భాగస్వామ్యాన్ని, అవగాహనను ప్రోత్సహించడానికి మారథాన్‌లు, సైక్లోథాన్‌లు, మానవ హారాలు నిర్వహించాలని ఆయన అన్నారు. మొక్కల పెంపకంతో పాటు ఇతర సుందరీకరణ పనులు చేపట్టవలసి ఉందన్నారు. స్వచ్ఛత లక్షిత్ ఏకాయి - సంపూర్ణ స్వచ్ఛత విభాగంలో అధిక జనసాంద్రత కలిగిన ప్రదేశాలలో సామూహిక పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతూ, పరిశుభ్రత లక్ష్య సాధన కోసం ప్రత్యేకించి ఒక ప్రాంతాన్ని లేదా పారిశుధ్య సమస్యను ఎంపిక చేసుకుని దానికి



పరిష్కారాన్ని చూపాలని ఆయన పేర్కొన్నారు. సఫాయిమిత్ర సురక్ష విభాగంలో పారిశుధ్య కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమం, గౌరవాన్ని కాపాడేలా విభిన్న కార్యక్రమాలు చేపట్టాలని , ఆరోగ్య శిబిరాల నిర్వహణ, సంక్షేమ పథకాల లబ్ధికి ఏకగవాక్ష విధానాన్ని అమలు చేయటం తదితర అంశాలను చేపట్టాలని ఆయన చెప్పారు. వారికి ప్రత్యేకంగా భద్రతా శిక్షణలు, పిపిఇ కిట్లు అందజేయాలని పేర్కొన్నారు. పరిశుభ్రతను కాపాడే క్రమంలో పౌర భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన ఆవశ్యకత ఉందన్నారు.

## రోజువారీ కార్యక్రమాల వివరాలు

స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17న మానవహారం, పరిశుభ్రతపై మెగా డ్రైవ్, ఆరోగ్య సంరక్షణ సేవలు, 18న స్వచ్ఛత పరుగులు, బ్లీచింగ్, దోమల నివారణ మందులు పిచికారీ, నీరు నిలిచిపోయే ప్రదేశాలను శుభ్ర పరచడం, పారిశుధ్య కార్మికులకు ప్రథమ చికిత్స శిక్షణ, 19న ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో స్వచ్ఛత ప్రతిజ్ఞలు, డంప్‌ల గుర్తింపు తొలగింపు, పారిశుధ్య కార్మికులను గుర్తించి వారికి మంజూరైన పథకాలతో అనుసంధానం చేయాలన్నారు. 20న మొక్కల పెంపకం, 21న అవగాహన ప్రచారాలు, ర్యాలీ లు, పరిశుభ్రత డ్రైవ్, పార్కులను శుభ్రపరచడం, నిర్వహణ, అభివృద్ధి, పీపీఈ కిట్‌లు, సేఫ్టీ గేర్లు పంపిణీ చేయాలని ఆయన సూచించారు. 22న మిషన్ లైఫ్ ప్రచారాలు, కాలువలు, డ్రైన్లను శుభ్రపరచడం, పారిశుధ్య కార్మికులు, వారి కుటుంబాలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహణ, 23న వర్షపు నీటి నిల్వ, నిర్మాణాల నిర్వహణపై అవగాహన కార్యక్రమాలు, రహదారుల శుభ్రత, 24న తాగునీటి నిర్మాణాల శుభ్రత, నిర్వహణపై అవగాహన ప్రచారాలు, నీటి నమూనాలను పరీక్షించడం, భద్రత, వ్యక్తిగత రక్షణపై సఫాయి మిత్రలు - వారి కుటుంబాలకు అవగాహన కార్యక్రమాలు ఉంటాయని ఆయన చెప్పారు . 25న వీధి నాటకాలు, మార్కెట్ ప్రాంతాలను శుభ్రపరచడం, 26న అవాంఛిత యాప్‌లను క్లియర్ చేయడం, సైబర్, డిజిటల్ స్వచ్ఛత, సంస్థాగత భవనాలు శుభ్రపరచడం, పిల్లల సంరక్షణ కార్యక్రమాలు చేపట్టాలని , 27న గ్రామ, వార్డు సభల నిర్వహణ, ప్రభుత్వ ఖాళీ స్థలాల సుందరీకరణ, టూరిస్ట్ పాయింట్లు, వీధుల పరిశుభ్రత డ్రైవ్‌లు, 28న సాలిడ్ వేస్ట్ మెనేజ్మెంట్ ఆస్తుల సుందరీకరణ, పునర్వినియోగానికి పనికొచ్చే ఇ-వ్యర్థాల సేకరణ, 29న చెత్తను సృష్టించే ఆర్ట్ శానిటేషన్ పార్కులపై అవగాహన, 30న మూలాల విభజన, రీసైక్లింగ్ పద్ధతులు, కంపోస్టింగ్‌పై ప్రదర్శనలు, కమ్యూనిటీ బేస్డ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అవగాహన డ్రైవ్‌లు, ఆరోగ్య బీమా నమోదులో సహకారం వంటి కార్యకలాపాలు చేయాలని, అక్టోబరు 1న విద్యా సంస్థల్లో స్వచ్ఛ హ్యాకథాన్ల నిర్వహణ, పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రపరచడం, శానిటేషన్ కార్మికులు, ఇతరుల గుర్తింపు, సన్మాన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మీదే తాగుబోతులు ఆగడాలు





నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)16- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణం రైల్వే స్టేషన్ కి వెళ్లే రహదారిలో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణం వద్ద తాగుబోతుల ఆగడాలు రోజురోజుకు పెచ్చురిల్లి పోతున్నాయి. ప్రయాణికులతో పాటు సామాన్య ప్రజలు ఈ రహదారి లో ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందిగా మారింది. ప్రభుత్వ వైన్ షాపు ముందే రోడ్డుపై మద్యం తాగుతూ ప్రయాణికులను ఆటంకపరుస్తున్నారు. రాత్రి 12 గంటల వరకు మందుబాబుల ఆగడాలకు అంతే లేకుండా పోయింది. ఈ సమస్య ప్రభుత్వం మద్యం దుకాణం ఏర్పాటు చేసిన రోజు నుంచి మొదలైంది. సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడం వలన ఈ ప్రాంతంలో ప్రయాణించాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకొని మందుబాబుల ఆగడాలకు అడ్డుకట్టు వేయాలని కోరుతున్నారు.

## మిలాద్-ఉన్-నబి సందర్భంగా సయ్యద్ బాజీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)16 సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు సోమవారం రోజు మీలా దున్ నబి సందర్భంగా అన్న క్యాంటీన్ నందు ఉచితంగా అన్నదాన కార్యక్రమం పొన్నూరు లో ఎవరికి ఏ సహాయం కావాలన్నా ముందు గుర్తుకొచ్చే వ్యక్తి మంచి మనసున్న మారాజు ఎవరైనా ఆపదలో ఉండి అన్న ఇది కావాలి అని వస్తే కాదు అనకుండా చేసే వ్యక్తి అందరికీ తెలిసిన వ్యక్తి పొన్నూరు స్వీట్స్ లో తనకంటూ ఒక గుర్తింపును తెచ్చుకున్న ప్రముఖ స్వీట్ షాప్ రవి ఫీ స్వీట్స్ సయ్యద్ బాజీ గారి చేతులు మీదుగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ డఫ్ పేట యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

## నూతన కోదండ రామాలయంలో గణేష్ దగ్గర లడ్డూను 40,516 రూపాయలకు వేలంపాటలో దక్కించుకున్న నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి..



నేరేడుచర్ల 16/ నిజం చెపుతాం న్యూస్:

నేరేడుచర్ల పట్టణ పరిధిలోని శ్రీ కోదండ రామాలయంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో కొణతం సత్యనారాయణ రెడ్డి 40,516 రూపాయలకు లడ్డూ వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పులిజాల రమణారావు స్వామి నా గండ్ల శ్రీధర్ కొనతం కృష్ణారెడ్డి కృపాకర్ తాటికొండ వెంకట్ రెడ్డి గుమ్మడివెల్లి వెంకన్నరాచకొండ రామ్మోహన్రావు మా శెట్టి సైదయ్య రాగిరెడ్డి గోపాల్ రెడ్డి తాటికొండ శ్రీరామ్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి నర్సిరెడ్డి పాండు నాయక్ దేవులపల్లి శంకరాచారి సూపర్ ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు నిమ్మగడ్డ సుబ్బారావు మహిళలు భక్తులు కోలాట బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతకు సంకటం



- రిక్షాలకు మరమ్మత్తులు కరవు
- వాహనాల్లో బ్యాటరీలు మాయం

ఏలూరు సెప్టెంబర్ 16( నిజం పత్రిక ప్రతినిధి) : గ్రామాల్లో పరిశుభ్రతను పెంపొందించేందుకు ఏర్పాటుచేసిన చెత్త సేకరణ వాహనాలు నేడు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. 2014-19 కాలంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం వ్యర్థాలు సేకరించేందుకు మండలంలోని గ్రామ పంచాయితీలకు బ్యాటరీ వాహనాలను అందించింది. వైకాపా ప్రభుత్వ హయాంలో వాటి నిర్వహణను గాలికొద్దిలేశారు. దీంతో లక్షలు వెచ్చించిన వాహనాలు నేడు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణ లోను, పరిసరాల్లోనూ, నిరుపయోగంగా పడి ఉన్నాయి. ఆ వాహనాల్లో విలువైన వస్తువులన్నీ ఇప్పటికే మాయమైపోయాయి. పదుల సంఖ్యలో ఉన్న ఈ చెత్త తరలింపు వాహనాలు పెదపాడు మండలం ఏపూరు, నాయుడు గూడెం, గ్రామపంచాయతీ కార్యాలయాల ఆవరణలోనూ, కార్యాలయం వెనుక భాగంలోనివి. చిన్నపాటి సమస్యలకు మరమ్మతులు చేపట్టకపోవడంతో లక్షలు ఖరీదు చేసే వాహనాలు వేలాది రూపాయలు విలువచేసే రిక్షాలు ఇలా దుస్థితికి చేరుకున్నాయి. ఫలితంగా గ్రామంలో చెత్త తరలింపునకు ఇబ్బందులు తప్పడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామాన్ని చెత్త రహితం చేయాలన్న కల కలగానే మిగిలిపోతోంది, రోడ్లపై చెత్త నిలవలు కనిపించకుండా చేయాలన్న సంకల్పం హామీలకే పరిమిత మౌతోంది.

### అధికారులు శ్రద్ధ చూపాలి

ఇటీవల గ్రామ పంచాయతీలకు చెందిన చెత్త తరలింపు చేసే వాహనాల బ్యాటరీలు చోరీ అయ్యాయి. దీంతో వాహనాల ద్వారా చెత్త తరలింపు కష్టంగా మారుతోంది. సాంకేతిక నిపుణులు అప్పటికప్పుడు పాత బ్యాటరీలను అందుబాటులోకి తెచ్చిన ఎప్పుడు ఇబ్బంది కర పరిస్థితి ఏర్పడుతుందో తెలియని పరిస్థితి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటిని వాడుకలోకి తీసుకురావాలని ప్రజల కోరుతున్నారు.

### ఇబ్బందులు లేకుండా చూస్తాం

చెత్త తలదింపునకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాం. ప్రజలకు పారిశుద్ధ్య ఇబ్బంది లేకుండా చూస్తాం

**పంచాయతీ కార్యదర్శులు శివయ్య, ధర్మ గోవింద్.**

# వడ్డిగూడెం రైతులను కదిలిస్తే.. కన్నీటి ధార

- లంక పొలాలను వీడని ముంపు
- కౌలు రైతుల్లో నిర్వేదం




ఏలూరు సెప్టెంబర్ 16 ( నిజం పత్రిక ప్రతినిధి) : భారీ వరదలు, వర్షాల ధాటికి రైతాంగం కాకా వికలమైంది. ఏ రైతును కదిలించినా కన్నీటి ధార వస్తోంది. నిండా మునిగిన వరి, చేపల చెరువులను చూసి బోరుమంటున్నారు. అన్నదాతలు తమ పంటలకు, మత్స్య సంపదకు మంచి గిట్టుబాటు ధర ఉండటంతో ఎన్నో ఆశలతో సాగుకు ఉపక్రమించిన రైతులు తాజాగా వచ్చిన వరద, వర్షపు నీటికి ఏ చేను చూసినా, ఏ చేపల చెరువు చూసిన చెరువులను తలపిస్తున్నాయి, పంటలన్నీ మునిగిపోయి ఉండటంతో వాటిని చూసి రైతులు దిగాలు చెందుతున్నారు. ఇప్పటికే పొలాల్లో భూమి, కాలనీలో ఇల్లు కనిపించకుండా, నీళ్లు ముంచెత్తాయి. ఏ ఒక్క మొక్క బ్రతికే పరిస్థితి లేదని లంక గ్రామాల్లోని రైతులే కాదు, మెట్ట ప్రాంత అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం ఇది నిండు కొండల ఉంది. లంకల్లో సాగవుతున్న పంట పొలాలన్నీ నీట మునిగి ఒక పైసా పెట్టుబడి కూడా చేతికి వచ్చే అవకాశం ఉండదని వడ్డిగూడెం గ్రామానికి చెందిన జయ మంగళ నరసింహ అన్నారు. ఈసారి కౌలు రైతులు మరీ ఎగబడి పొలాలు కౌలుకు తీసుకున్నారు. ఒక్కో ఎకరాకు రూ. 60-70 వేలు వెచ్చించి కౌలుకి తీసుకొని సాగు చేశారు. రూ. లక్షన్నర నుండి 2 లక్షలు వరకు పెట్టుబడి పెట్టారు. అవన్నీ వర్షాలు, వరదల కారణంగా అక్కరకు రాకుండా పోయాయి. ప్రస్తుతం దెబ్బతిన్న పంటలను దున్ని తిరిగి ఏదైనా సాగు చేయాలన్నా కనీసం రెండు మూడు మాసాలు వేచి చూడాలి. ఆ తర్వాత నీటి కొరత వస్తుంది. ఇలా ఏ రకంగా చూసిన ఈ ఏడాది రైతుకు నష్టమే మిగులుతోంది. అధికారులు మైకుల ద్వారా వరద సహాయక శిబిరాలను చేరుకోవాలని సూచించడంతో స్థానికులు హడలెత్తిపోయారు. కానీ కాలువల్లో కొంతమేర నీటిమట్టం తగ్గుముఖం పట్టింది. అక్కడక్కడ పల్లపు ప్రాంతాల్లో రహదారులు జలమయం కావడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. వరద నీరు కొన్నిచోట్ల పంట పొలాల్లోకి చేరింది. వరద తగ్గుదల ఇలాగే కొనసాగితే త్వరలో సాధారణ పరిస్థితి నెలకొంటుందని స్థానికులు అంటున్నారు.





# పశుగ్రాసం లేక వడ్డిగూడెం గ్రామంలో మూగజీవాల అరణ్య రోదన



- ముంపులో మృత్యువాత పడ్డ పశువులు
- పశు బీమా జాడలేని పశు సమర్ధక శాఖ

ఏలూరు సెప్టెంబర్ 16( నిజం పత్రిక ప్రతినిధి) :

గత నెల 31న ఆకస్మికంగా వచ్చిన బొడమేరు వరద ప్రవాహానికి దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం వడ్డిగూడెం గ్రామ రైతాంగానికి చెందిన కొన్ని పశువులు మృత్యువాత పడ్డాయి. వేలాది ఎకరాల్లో పంట నీటిపాలవడంతో మూగజీవాలకు పశుగ్రాసం కనుమరుగయింది. దీంతో మూగజీవాలు గ్రాసం లేక తల డిల్లిపోతున్నాయని గ్రామానికి చెందిన ఘంటసాల లక్ష్మి, భలే రంగబాబు తమ ఆవేదన వ్యక్తం చేశారు వరద ప్రవాహంలో కొట్టుకుపోతున్న కొన్ని పశువులను తాము రక్షించుకోగలిగామని, అయితే పశుగ్రాసం వరద నీటిలో కొట్టుకుపోవడంతో పశు వులకు వ్యాసం లేక ఆకలితో అలమటిస్తున్నాయని మహిళ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామంలో 500 వరకు పాడి పశువులు ఉన్నాయని, పశుసంవర్ధక శాఖ అధికారులు స్పందించి తమ గ్రామంలో పశువులకు గ్రాసం అందించాలని పశు సంవర్ధక శాఖ అధికారులను కోరుతున్నారు. బుడమేరు వరదల వల్ల తమ పశువులు వ్యాధుల బారిన పడ్డాయని, గ్రామంలో బస్సు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి తమ పశువులకు వైద్యం అందించాలని పశు వైద్యులను వేడుకుంటున్నారు.

జాడ లేని పశు బీమా గత వైకాపా ప్రభుత్వ హయాంలో తమ గ్రామానికి చెందిన పశువులకు భీమా చేయించాలని, అయితే గత ఐదేళ్లుగా గ్రామంలో పశువులు చనిపోయిన భీమా అందలేదని వాపోతున్నారు. పశువులకు అనారోగ్యం వస్తే తమ పశువులను వైద్యం కొరకు సమీపంలోని వసంతవాడ గ్రామానికి తీసుకెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వరదల కారణంగా రోగాల బారిన పడిన తమ పశువులకు చికిత్స అందించేందుకు పశు వైద్యులు తమ గ్రామం వంక కన్నీటిని చూడడం లేదని ఆరోపిస్తున్నారు. పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు స్పందించి తమ గ్రామంలో పశువులకు పశుగ్రాసం తో పాటు, వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని వడ్డిగూడెం గ్రామ రైతాంగం కోరుతోంది.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత లంబోదరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలి



ఉరుకొండ న్యూస్ సెప్టెంబర్ 16(నిజం చెప్తాము ) ఊరుకొండ మండలం ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయం సింధూర గణేష్ ని దగ్గర అర్చకులు ఆలయ సిబ్బంది వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాన్ని పెట్టడం జరిగింది. ఈరోజు శ్రీశైలం పాలకమండలి అర్చకులు గుడి దగ్గర హెూమం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలని దైవంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆ లంబోదరుని ఆశీస్సులతో విఘ్నాలన్ని తొలగిపోయి ప్రజలంత సుఖశాంతులతో ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం పాలకమండలి అర్చకులు దేవస్థానం సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## నందిగామ బైపాస్ రోడ్ లో ఢీజె వాహనం ని ఢీ కొట్టిన వైనం

### - నందిగామ బైపాస్ రోడ్ లో ఢీజె వాహనం ని ఢీ కొట్టిన వైనం



షాద్నగర్ నిజం న్యూస్ :-నందిగామ బైపాస్ రోడ్ లో ఢీజె వాహనం డిసిఎం ఢీ ఢీజె బాక్స్ లతో బొలెరో వాహనం మహబూబ్ నగర్ వైపు వెళగుండగా ముందుగా వెళ్తున్న డిసిఎం వాహనని ఢీ కొట్టిది బొలెరో డ్రైవర్ కు స్వల్ప గాయాలు వాహనం లో చికుకొని ఉన్న డ్రైవర్ ను అతనితో పాటు డ్రైవర్ తో పాటు ముగ్గురు వ్యక్తులు ఢీజె బక్స్ లతో ఉన్న బొలెరో వాహనం లో చిక్కుకొని ఉన్న వ్యక్తులను బయటికి తీసిన స్థానికులు ఇద్దరికి స్వల్ప గాయాలు తగలగా ఇద్దరికి ఎలాంటి గాయాలు తగలలేవని తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది... :-నందిగామ బైపాస్ రోడ్ లో ఢీజె వాహనం డిసిఎం ఢీ ఢీజె బాక్స్ లతో బొలెరో వాహనం మహబూబ్ నగర్ వైపు వెళగుండగా ముందుగా వెళ్తున్న డిసిఎం వాహనని ఢీ కొట్టిది బొలెరో డ్రైవర్ కు స్వల్ప గాయాలు వాహనం లో చికుకొని ఉన్న డ్రైవర్ ను అతనితో పాటు డ్రైవర్ తో పాటు ముగ్గురు వ్యక్తులు ఢీజె బక్స్ లతో ఉన్న బొలెరో వాహనం లో చిక్కుకొని ఉన్న వ్యక్తులను బయటికి తీసిన స్థానికులు ఇద్దరికి స్వల్ప గాయాలు తగలగా ఇద్దరికి ఎలాంటి గాయాలు తగలలేవని తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది...

## చత్రపతి శివాజీ గణేష్ యూత్ అసోసియేషన్ లో ప్రత్యేక పూజలు

### - పాల్గొన్న శివగంగ దేవాలయ మాజీ చైర్మన్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కాకి కుమార్.



మహేశ్వరం, సెప్టెంబర్ 16 నిజం, న్యూస్ ప్రతినిధి:మహేశ్వరం మండల కేంద్రంలో ప్రతిష్టించిన చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో శివగంగా దేవాలయ మాజీ చైర్మన్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కాకి కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గం ప్రజలతోపాటు మహేశ్వరం గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ చల్లగా ఉండాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ నాయకులు కాకి సత్తయ్య, కాకి శ్రీశైలం, కాకి పరమేష్, కాకి రాజేష్, రమేష్, శ్రీను, సుధాకర్, రవి, హనుమంతు, ఆనంద్, గౌతం, అరవింద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గులలో నిమర్జనానికి ఘనంగా తరలిన గణనాథుడు



మాడ్గుల సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం): మండల కేంద్రంలోని హనుమన్ దేవాలయంలో వినాయక చవితి పర్వదినాన్ని పునస్కరించుకొని ఏర్పాటుచేసిన గణనాథుడిని నవరాత్రుల పూజలు ముగించుకొని భక్తిశ్రద్ధలతో నిమజ్జనానికి సోమవారం ఘనంగా తరలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో పలువురు పాల్గొనగా మండల కేంద్రానికి చెందిన సూదిని ప్రశాంత్ రెడ్డి 1,22,116 రూపాయలకు వినాయకుని లడ్డును దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సూదిని శరత్ రెడ్డి,భరత్ రెడ్డి, పట్టాభి నారాయణరెడ్డి, కొండల్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి, బాలవర్ధన్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, ఆంజనేయులు,రాము,సుధాకర్,సుధాకర్ రెడ్డి,రేవంత్ మిత్రమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూదిని గోవింద్ రెడ్డి,దినేష్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, యాదగిరిరెడ్డి, సందూరి నారాయణరెడ్డి, సూదిని శ్రావణ్ రేడ్డి, రామకృష్ణారెడ్డి,శేఖర్ రెడ్డి,శేఖర్,పాండు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ జూనియర్ అడ్వకేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్...



గండిపేట్, సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం): తెలంగాణ జూనియర్ సివిల్ జడ్జి, డిస్టిక్ జడ్జి పరీక్ష రాసె బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఖండించాల్సిన సమయం వచ్చిందని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ జూనియర్ అడ్వకేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ రెడ్ హిల్స్ ఫ్యాప్సీ లో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జూనియర్ సివిల్ జడ్జి, డిస్టిక్ జడ్జి పరీక్ష ప్రస్తుత నోటిఫికేషన్ ఓ బి సి అభ్యర్థులకు వ్రాత పరీక్ష వైవా- ఓస్ కనీస కట్ ఆఫ్ మార్కుల రిలాక్సేషన్ లేకుండా నియమాలు పెట్టారని ఆరోపించారు. నియమాలు సవరించి సామాజిక న్యాయం కల్పించాల్సిందిగా కోరడం జరిగింది. ఇతర రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓబీసీలకు రిలాక్సేషన్ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు, బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్, రఘునాథ్, రమేష్, భాస్కర్, గుజ్జ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు వేలం పాటను దక్కించుకున్న ముస్లిం యువకుడు షేక్ జానీ బాషా



మహేశ్వరం, సెప్టెంబర్ 16 నిజం, న్యూస్ ప్రతినిధి: తుక్కుగూడ పట్టణంలో కౌన్సిలర్ జాపాల భావన సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని వేలం పాటలో ముస్లిం యువకుడు షేక్ జానీ పాష వేలం పాటలో పాల్గొని 78 వేల రూపాయలకు లడ్డు ను వేలం పాటలో పాల్గొని దక్కించుకున్నాడు. ఈ అరుదైన సంఘటన తుక్కుగూడ పట్టణ కేంద్రంలో ఆదివారం రాత్రి జరిగింది. అతడు లడ్డు వేలం పాటలో పాల్గొని మతసామరస్యానికి ప్రతి తగా నిలిచిన ఆ ముస్లిం యువకుడు, విగ్రహాన్ని దాతగా ఇప్పించి వేలంపాటలో పాల్గొనడాన్ని కౌన్సిలర్ జాపాల భావన సుధాకర్ తో పాటు యూత్ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు, సీనియర్ సిటిజన్స్ కు ఆయన బహుమతులను ప్రధానం చేశారు. వినాయకుని వద్ద ఉన్న జంట లడ్డు ప్రసాదాన్ని ముచ్చుకాకుల చంద్రశేఖర్ 26వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దాసరి నవీన్, జగదీష్, దుబాయ్ శ్రీనివాస్, సాయి, అశోక్, శేఖర్, శివ, బాలరాజ్, శంకర్ రెడ్డి, ప్రశాంత్, ప్రవీణ్, కిరణ్ ,పవన్, లక్ష్మిలాల్ ,బాకీ అశోక్ ,కొప్పుల బిక్షపతి గౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏకదంతునికి పూజలు...





గండిపేట్, సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం): గణేష్ నవరాత్రులు పురస్కరించుకొని లంగర్ హౌస్ లో గణేష్ మండపాల వద్ద భక్తులు పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమాలు చేపట్టారు. డిఫెన్స్ కాలనీ యువ భక్త సమాజ్ యూత్ అసోసియేషన్ గణేష్ మండపంలో సలహాదారులు ఆరేళ్ల జంగ్గైయ యాదవ్, ఆరేళ్ల శ్రీశైలం యాదవ్, వెంకటేష్ యాదవ్, దిలీప్ యాదవ్, చందు యాదవ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు నాయకులను శాలువా కప్పి సన్మానించారు. ప్రశాంత్ నగర్ లో గణేష్ మండపంలో రాహుస్ అకాడమీ చైర్మన్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా గాంధీనగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో నారాయణ ప్రసాద్ తివారి, మల్లికార్జున్, అభిరాం తివారి, బాపూనగర్ లో శ్రీ మణికంఠ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ మండపంలో విగ్నేశ్వరునికి కే. వంశీ యాదవ్, వినయ్, చరణ్ తదితరులు ఘనంగా పూజలు నిర్వహించారు. కాగా ప్రశాంత్ నగర్ లోని గణేష్ మండపంలో రావుస్ అకాడమీ చైర్మన్ మహేందర్ ఆధ్వర్యంలో పూజలను నిర్వహించారు.

## శేలింగంపల్లి డివిజన్ లోని టీమ్ అబోడ్ గణేష్ లడ్డు వేలంలో 2,25,000/- లకు సొంతం చేసుకున్న కొత్త రమేష్



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 16, ( నిజాం చెపుతాం):- శేరిలింగంపల్లి నియోజకవర్గం, శేరిలింగంపల్లి డివిజన్‌లోని టీమ్ అబోడ్ గణేష్ లడ్డూ వేలం కొత్త రమేష్, దక్కించుకున్నారు. ఈ సంతోషంతో తెలియజేసేది ఏమనగా, 2024 సంవత్సరంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం, శేరిలింగంపల్లి డివిజన్‌లోని టీమ్ అబోడ్ గణేష్ లడ్డూ వేలం విజయవంతంగా ముగిసింది. ఈ వేలంలో గణేష్ లడ్డూను రూ. 2,25,000/-కు సొంతం చేసుకున్న కొత్త రమేష్ వారి కుటుంబానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## గచ్చిబౌలిలో రెడ్ స్టోన్ హెూటల్ లో యువతి అనుమానస్పద మృతి



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 16,( నిజాం చెపుతాం):- గచ్చిబౌలిలో యువతి అనుమానాస్పద మృతిరెడ్‌స్టోన్ హెూటల్‌లో యువతి మృతదేహం లభ్యంపోలీసులకు సమాచారం ఇచ్చిన హెూటల్ సిబ్బంది, జడ్చర్లకు చెందిన యువతిగా గుర్తింపు ప్రైవేట్ హాస్పిటల్‌లో స్టాఫ్‌నర్స్‌గా చేసిన యువతి స్నేహితులు మోనా, జీవన్‌తో కలిసి.. హెూటల్‌కు వెళ్లిందంటున్న యువతి బంధువులు రేప్ చేసి, ఉరి వేసి చంపారని కుటుంబసభ్యుల ఆరోపణ అనుమానాస్పద మృతిగా కేసు నమోదు, హెూటల్ రూమ్‌లో రక్తపు మరకలు, భారీగా మద్యం బాటిళ్లు, సిగరెట్ ప్యాకెట్లు ఉన్నాయి, ఉస్మానియా ఆస్పత్రికి యువతి మృతదేహం తరలింపు చేశారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినది.కేసు వేగవంతంగా దర్యాప్తు చేస్తామన్నారు.

# మరగొమ్ము ఎత్తు పెంచడం వల్లే... వరి పంట మునక







### - వంట కాలువలు.. ఆక్రమణ
### - రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి..

చర్ల సెప్టెంబర్16( నిజం న్యూస్ ) మండలంలోని గొమ్ముగూడెం పంచాయతీ కొత్త గట్ల శివారు పెద్దపల్లి చెరువు మిషన్ కాకతీయ పనుల్లో భాగంగా చెరువు మరగొమ్ము ఎత్తు పెంచడం వల్లే చెరువు లోకి వరద నీరు నిల్వ ఉండి పంట పొలాలు నీట మునిగి పోయాయని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనికి తోడు తాలిపేరు ప్రాజెక్టుకు చెందిన పంట కాలువలు ఆక్రమణకు గురి కావడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని ఆరోపించారు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి... లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వరి చేలు ముంపునకు గురయ్యాయి. ఇప్పటికే రైతులు రెండుసార్లు వరి నాట్లు వేశామని ఎకరాకు రూ 20.వేల రూపాయల పెట్టుబడి పెట్టిన రైతులు లబోదిబోమంటున్నారు పంట ప్రభుత్వం ఆదుకోవాలని.తాలిపేరు ప్రాజెక్టు ఆయకట్టు కింద సాగు చేస్తున్న వరి చేలకు సాగునీరు సరఫరా చేసే పంట కాలువలను రెండు వైపులా మోతుబరి రైతులు ఆక్రమించటంతో నీరు పోయే దారి లేక దిగువన ఉన్న తమ వరి చేలను వరద నీరు వచ్చి ముంచుతోందని సన్న, చిన్న కారు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరం, రెండెకరాల భూమి సాగు చేసిన రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన చెందుతున్నారు. పంట కాలువలు ఆక్రమణకు గుర్కె, ఆయకట్టు చివరి భూములకు సాగు నీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు .వరద నీటిలో మునిగిన వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు చెబుతున్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, పంట కాలువలు ఆక్రమించిన వారి పై ప్రాజెక్టు అధికారులు చట్ట పపర మైన చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## పట్టణ వ్యాప్తంగా ఏచూరి సంతాప సభలు...

### - నివాళులు అర్పిస్తున్న పార్టీ శ్రేణులు అభ్యుదయ వాదులు



భద్రాచలం సెప్టెంబర్ 16 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సిపిఐఎం అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి భద్రాచలం పట్టణ వ్యాప్తంగా వివిధ వార్డ్ కమిటీల ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి సంతాప సభలు నిర్వహిస్తూ కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడికి అశ్రునయనాలతోనివాళు లర్పిస్తున్నారు.సీతారాం ఏచూరి మృతి పట్ల మూడు రోజులపాటు పార్టీ ఆధ్వర్యంలో ప్రతి వాడలో ఏచూరి సంతాప సభలు నిర్వహించాలన్న రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పట్టణంలోని ఒకటో వార్డు నుండి మొదలుకొని 20 వార్డు వరకు గొల్ల బజార్ సుభాష్ నగర్ అశోక్ నగర్ ముదిరాజ్ బజార్ చట్ట దిగువ రాజుపేట కొత్త కాలనీ ఏఎంసీ కాలనీ తోపాటు అన్ని ప్రధాన కూడలిలో వద్ద సీతారాం ఏచూరి చిత్రపటాలను ఉంచి స్థానిక పార్టీ శ్రేణులతో సంతాప సభలు నిర్వహించి నివాళులర్పిస్తున్నారు. సీతారాం ఏచూరి సంతాప సభలలో రాజకీయాలకు అతీతంగా స్థానిక ప్రజలతో పాటు వివిధ పార్టీల ప్రజాసంఘాల నాయకులు సైతం పాల్గొని మహానేతకు నివాళులు అర్పిస్తున్నారు. కొత్త కాలనీ లో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో స్థానిక ప్రజలు అశేషంగా హాజరై రెడ్ సెల్యూట్ సీతారాం ఏచూరి అని నినదిస్తూ ప్రదర్శనలో పాల్గొనగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి తోపాటు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగ, ఎర్రం శెట్టి వెంకట రామారావు, పారెల్లి సంతోష్ కుమార్ ,నాదెండ్ల లీలావతి తదితరులు పాల్గొని సీతారాం ఏచూరి జీవిత చరిత్రను వివరిస్తూ ఆయన స్ఫూర్తితో ప్రజా పోరాటాలను బలోపేతం చేయాలని పిలుపునిస్తున్నారు. నివాస ప్రాంతాలలో జరిగే సీతారాం ఏచూరి సంతాప సభలలో ప్రధానంగా మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మహిళా హక్కుల పై సీతారాం ఏచూరి చేసినపోరాటాలనుచర్చించుకుంటున్నారు. ఉద్యమాల గడ్డయిన పోరు భద్రాద్రి గడ్డపై సీతారాం ఏచూరి కి ఉన్న ప్రత్యేక అనుబంధం నేపథ్యంలో పట్టణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సంతాప సభలకు రాజకీయాలకు అతీతంగా ప్రజలు తరలి వస్తుండగా ఈనెల 17 నుండి ప్రారంభమయ్యే శాఖ మహాసభలు సైతం సీతారాం ఏచూరి స్ఫూర్తితో నిర్వహించాలని పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పిలుపునిచ్చారు. ఈ సంతాప సభలో పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి చుక్క మాధవరావు లక్ష్మణ్ ఉస్తేల జ్యోతి జీవనజ్యోతి పూర్ణిమ పుణ్యవతి తడికల కుమారి వేణు ధనలక్ష్మి తోపాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మీలాద్ ఉన్ నబీ వేడుకలు



సెప్టెంబర్:16: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: (నిజం చెబుతాం న్యూస్)బీపాల్వంచ :- మహమ్మద్ ప్రవక్త జన్మదినమును పురస్కరించుకొని మీలాద్ ఉన్ నబీ సందర్భముగా ముస్లిం మైనారిటీ యువత ఆధ్వర్యం లో సోమవారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను పంపిణీ చేసారు. మహమ్మద్ ప్రవక్త చూపిన బాటలో ముస్లిం సమాజం నడుచు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ యూత్ నాయకులు మాజిద్ ఖురేషీ, కలీమ్, గౌస్ పాషా, మజహర్, అఫ్జల్, బాబా మరియు ముస్లిం యూత్ నాయకులు. పాల్గొన్నారు

## మాల మహానాడు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాలు



### - సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజ్.
### - ముంపు మండలాల ఇన్చార్జ్ దేగల వంశీ.

భద్రాచలం సెప్టెంబర్ 16 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం స్థానిక ఆదర్శ్ నగర్ కాలనిలో పట్టణ అధ్యక్షుడు దేగల శివ అధ్యక్షతన మాల మహానాడు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజ్ హాజరై కార్యమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆదర్శ్ నగర్ కాలనిలో మాల మహానాడు సమావేశం నిర్వహించడం ఆనందంగా ఉందని మన మాలలు ఐకమత్యం కొరకు భద్రాచలం లోని అన్ని కాలనిలో నియోజకవర్గ స్థాయిగా విసృతంగా సమావేశాలు జరుపుతామని జిల్లా హెడ్ క్వార్టర్ లో త్వరలోనే బారి జన సమూహం తో మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం చేపడతామని కొన్ని రాజకీయ అగ్ర కులాలు మాలల ను చిన్న చూపు చూస్తున్నాయి అని రాబోవు రోజుల్లో వారికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ముంపు మండలాల మాల మహానాడు ఇంచార్జ్ దేగల వంశీ హాజరై కొన్ని రాజకీయ అగ్ర కులాలుమాలలనుఅణచవేయబడే కుట్రజరుగుతావుంది కాబట్టి మనమందరం ఏకమవ్వాల్సిన అవసరం ఉంది రాబోవు రోజుల్లో అనేక కార్యక్రమాలు చేపట్టి మన మాలల సమస్యల ను తీర్చడానికి మాల మహానాడు అండగా ఉంటుందని వారికి భరోసా ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ఆదర్శ్ నగర్ కాలని మాల మహానాడు మహిళా నాయకులు తుమ్మల రాణీ, దేగల వెంకటమ్మ,దాసరి సామ్రాజ్యం, పల్లంటి లక్ష్మి, రాయిపూడి లక్ష్మి, మద్దెల నాగమణి, అల్లాడి సుధ,జయ,సునీత, కమిటీ మెంబర్లు, బట్టా కుమార్, అల్లాడి వెంకటేశ్వర్లు,సంతోష్, తుమ్మల కృష్ణ, బొరుగడ్డ గోపి, సారంగి అర్జున్, దాసరి భాస్కరరావు, బట్టా ఎడ్విన్,అల్లాడి బాలరాజు, దేగలవెంకటేశ్వర్లు,సతీష్,నందిబాబు,తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అవుట్ పోస్ట్ ప్రారంభించిన సీపీ



రామగుండం సెప్టెంబర్ 16, నిజం న్యూస్. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్,గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ గోదావరి బ్రిడ్జ్ వద్ద ఇటీవల నిర్మించిన పోలీస్ అవుట్ పోస్ట్ కంట్రోల్ రూమ్ ను,ఈరోజు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్,ఇతర పోలీస్ అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...గోదావరి నది బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన ఆవుట్ పోస్ట్ ద్వారా ఎప్పటికప్పుడు పోలీసు పర్యవేక్షణ కోసం ప్రత్యేక పోలీసు సిబ్బందితో పాటు, ఇరువైపులా సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశామన్నారు.వీటి ద్వారా పోలీస్ కంట్రోలింగ్ సిస్టం కొనసాగిస్తామన్నారు. తద్వారా బ్రిడ్జిపై ఎక్కడ ఎలాంటి పరిస్థితులు ఉన్న వాటిని క్లియర్ చేసేందుకు రివర్ గార్డ్ పోలీసులు సిద్ధంగా ఉంటారన్నారు. గోదావరి నది వద్ద ఎలాంటి ప్రమాదాలు జరిగినా క్షణాల్లో కాపాడేందుకు అన్ని రకాల పరికరాలతో పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉంటారని పేర్కొన్నారు.సీపీ వెంట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు,ఏ ఆర్ ఏసీపీ సురేంద్ర,గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి,2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు,ఆర్ఐ లు దామోదర్,వామన మూర్తి,సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జన చైతన్య యాత్ర

మంగపేట,సెప్టెంబర్,16(నిజం న్యూస్) మంగపేట మండల ఉద్యమకారులు సోమవారం రోజున ఉదయం ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టీయూఎఫ్) ఆధ్వర్యంలో జరుగు జన చైతన్య యాత్ర కు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ,మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతుజ్యోతి రెడ్డి హాజరుకానున్నారు..కావున తెలంగాణ మళ్ళీ దశ ఉద్యమకారులు అత్యధిక సంఖ్యలో హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు మన మంగపేట నుంచి బయలుదేరిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం,మండల,అధ్యక్షులు ,గాదె శ్రీనివాసచారి ,ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు, కుంట ఏడుకొండలు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ,కోరం సంతోష్ ,చిన్న పెల్లి వెంకన్న ,లోడింగ్ లింగయ్య, సోయం సీతయ్య, గుడిసేవ నాగేశ్వరరావు, శ్రీనివాస్ ,యాదమ్మా రాజయ్య, మళ్లీ కంటి శంకర్ కర్రీ శ్రీనివాస్, ఎస్ కే యాకూబ్ పాషా, సయ్యద్ హుస్సేన్ ,ఎండి కౌసర్ పాష సంకటి కిరీటం,తదితరులు పాల్గొన్నారు

# పలు వినాయక మండపాలను సందర్శించి,అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్



రామగుండం సెప్టెంబర్ 16, నిజం న్యూస్.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో 16/09/2024 సోమవారం రోజున పలు డివిజన్ లో వినాయక చవితి ని పురస్కరించుకొని,గణపతి మండపాలను ఏర్పాటు చేసి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి,ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులకు కాలనీ వాసులకు అభినందనలు తెలుపుతూ..ఈ సందర్భంగా పలు వినాయక మండపాలను సందర్శించారు. గణనాథుడికి కొబ్బరికాయ కొట్టి మొక్కుబడి చెల్లించి గణనాథుని కరుణతో ప్రజలంతా అష్ట ఐశ్వర్యాలు,సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ కి,యూత్ సభ్యులు పెద్దమనుషులు శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్పొరేటర్లు పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధి వెండి వినాయక చివరి ఘట్టం నిమజ్జన న పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## - మురళి నాయక్ దంపతులు.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16,( నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణ కేంద్రం లోని ఆర్టీసీ కాలనీ లోని శ్రీ వెండి ,సిద్ధి గణపతి నవరాత్రుల, ఉత్సవాల సందర్భంగా నిమజ్జన న ఘట్టం అయినందున భక్తిశ్రద్ధలతో గణనాధుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్,వారి సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమా మురళి నాయక్. అనంతరం మార్వాడి బజార్ లోని శ్రీ శ్రీకృష్ణుని మందిరంలో శ్రీ గణపతి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో దేశంలోనే అతిపెద్ద పండగ అంగరంగ వైభవంగా జరుపుకునే ఈ యొక్క గణపతి దైవ పూజ కార్యక్రమంలో పాల్గొని, మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో, పశు సంపదతో కుటుంబాలు ఎప్పుడు చల్లగా ఉండాలని గణనాధుని,వేడుకున్నానన్నారు, కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో , కుటుంబ సభ్యులు భక్తులు తదితరులు శ్రేయోభిలాషులుపాల్గొన్నారు.

# దాశరధినగర్‌లో అన్నదాన కార్యక్రమం



గార్ల, సెప్టెంబర్ 16, నిజం న్యూస్:-గార్ల మండల కేంద్రం లోని స్థానిక విశ్వశాంతి స్కూల్ ఆవరణలో ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి సేవ బృందం వినాయక మండపం తదితరులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో, సెక్యులర్ భావాలు కలిగిన మైనార్టీ ఫ్రెండ్స్ యూత్, వారు అన్నదాన కార్యక్రమంలో వందలాదిమందికి ఫ్రెండ్స్ గ్రూప్ తరపున సేమ్యాల విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శీలంశెట్టి రామ్ భద్రయ్య, లక్షింశెట్టి శ్రీను దంపతులు, బేతి సత్యనారాయణ దంపతులు తదితరుల ఆధ్వర్యంలో నవరాత్రులు ఘనంగా నిర్వహించడం జరిగింది. మైనార్టీ యూత్ అయిన పాశ బడే, రహీం షబ్బీర్ అబ్జల్ జాన్ సద్దాం సలీం తదితరులు కూడా కార్యక్రమంలో పాల్గొని అనేక సేవలను అందించారు. పలువురు మేధావులు వీరిని అభినందించడం జరిగింది.

# ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

## - డాక్టర్ చీమ శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు.

స్టేట్ బ్యూరో, సెప్టెంబర్ 17,( నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు ,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జన చైతన్య బస్సు యాత్ర సోమవారం మానుకోటకు చేరింది .స్థానిక జిల్లా కోర్టు వద్ద అమరవీరుల స్తూపం ఎదుట తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పార్లమెంట్ కన్వీనర్ ధర్మసోతూ నారాయణ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాష్ట్రఅధ్యక్షులు మాట్లాడుతూ, గత ప్రభుత్వ పాలనలో ఉద్యమకారులు అనేక రకాల ఇబ్బందులకు గురి అయ్యారని ఉద్యమకారుల హక్కుల కోసం అడిగితే కెసిఆర్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేసిందన్నారు. ఉద్యమకారులు సంఘటితమై తెలంగాణ ఇచ్చిన సోని అమ్మ మాటకై కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో తెచ్చేందుకు ఉద్యమకారులు ముఖ్య భూమిక పోషించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని రైతులకు రుణమాఫీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం హర్షిని ఏమన్నారు.తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు 250 గజాల ఇంటి స్థలంతో పాటు తెలంగాణ సమరయోధుల గుర్తింపు కార్డు ఇవ్వాలని అదేవిధంగా 25 వేల రూపాయలు ఫించన్ అమలు చేయాలని అన్నారు .ప్రతి ఉద్యమకారుడి కుటుంబానికి దళిత బంధు తరహా ఉద్యమకారుల బందు ఏర్పాటు చేసి ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలనికోరారు. తెలంగా ఉద్యమకారుల డిమాండ్ ప్రభుత్వానికి తెలియజేసేందుకు ఈనెల27న హైదరాబాద్ హరిహర కళాక్షేత్రంలో జరిగే ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర నలుమూల నుంచి పెద్ద ఎత్తున ఉద్యమకారులు తరలిరావాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా అధ్యక్షులు బొర్రోజు లింగన్న, కార్యదర్శి భూక్యా రాము నాయక్,




ఎండి అహ్మద్ ఖాన్, భూక్యా రమేష్, గుగులోతు రాములు నాయక్, గుంజ హనుమంతు, గంగుల శ్రీను ,రామకృష్ణ, నరసయ్య, జగదీష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు

## - నిఘా నీడలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర

రామగుండం సెప్టెంబర్ 16, నిజం న్యూస్.లక్షెట్టిపేట,మంచిర్యాల నిమజ్జననం జరిగే, శోభయాత్ర రూట్ ప్రదేశాలను పరిశీలించిన రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ గణేశ్ నవరాత్రులు ముగించుకొని రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ లో వివిధ ప్రాంతాల వద్ద నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా,ఎలాంటి అవాంచనియా సంఘటనలు,ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత,బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపీఎస్,ఐజి తెలిపారు. సోమవారం రోజున లక్షెట్టిపేట్ రాయపట్నం బ్రిడ్జ్ వద్ద,మంచిర్యాల పట్టణం లో నిమజ్జన శోభా యాత్ర జరిగే రూట్ ను పోలీస్ కమీషనర్,మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్, ఇతర ప్రభుత్వ శాఖ ల అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...మంచిర్యాల జోన్ పరిధిలో వినాయక నిమజ్జనం,శోభయాత్ర బందోబస్తు గురించి ఏసీపీలు -04, సీఐ/ ఆర్ ఐ లు -14,ఎస్ఐ /ఆర్ ఎస్ఐ లు -19,ఏఎస్సై/ హెడ్ కానిస్టేబుళ్లు -183, పోలీస్ కానిస్టేబుల్ -366,మహిళా కానిస్టేబుళ్లు -29, హోంగార్డ్స్ 75,ఏఆర్ సిబ్బంది-15,ట్రాఫిక్ సిబ్బంది -17,స్పెషల్ పార్టీ సిబ్బంది-20,ట్రైని కానిస్టేబుల్-100 మొత్తం -842 మందితో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందని మంచిర్యాల జోన్ పరిధిలో 2,307 వినయక విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగింది,అని అట్టి విగ్రహాలను 7 నిమజ్జన ప్రాంతాలు రాయపట్నం బ్రిడ్జి గూడెం,గోదావరి పుష్కర ఘాట్ లక్షట్ పేట్,గౌతమేశ్వర టెంపుల్ మంచిర్యాల,ఇంటెక్ వెల్ సీతారాంపల్లి, ఇందారం,గోదావరి బ్రిడ్జి,పెద్ద చెరువు చెన్నూర్,పోచమ్మ చెరువు బెల్లంపల్లి లలో నిమజ్జనం చేయడం జరుగుతుందని పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు,ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు,ఫ్లడ్ లైట్లు, క్రేన్లు,ఫ్లాట్ ఫామ్స్,



మంచినీటి వసతి ఏర్పాటు చేశామని,నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల అందుబాటులో ఉంటారన్నారు.ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరిగింది అన్నారు.అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉంటుందన్నారు.నిమజ్జన శోభాయాత్ర కు సంబంధించి డ్రోన్ కెమెరాతో పర్యవేక్షించడం జరుగుతుందని ఎక్కడైనా ట్రాఫిక్ సమస్య ఏర్పడిన లేదా శోభాయాత్రలో వాహనాల మూమెంట్ ను పర్యవేక్షణ చేయడం జరుగుతుంది.గణేష్ ఉత్సవ కమిటీలు త్వరిత గతిన పూజలు ముగించి వెలుతురు ఉండగానే తమ విగ్రహాలను జాగ్రత్తగా తరలించాలని ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చిన్న పిల్లలు మహిళలు శోభ యాత్ర లో పాల్గొంటే ప్రమాదాలు జరగకుండా చూడాలని అలాగే ట్రాక్టర్ల,లారీల పై,ఇతర వాహనాలపై వచ్చే చిన్నారులు జాగ్రత్తగా ప్రయాణించాలని కాళ్లు చేతులు క్రిందకు వేలాడస్తు ప్రయాణం సాగించవద్దని పొరపాటున కాలుజారి పడిపోతే



ప్రమాదం సంభవిస్తుందని అన్నారు.నిమజ్జన సమయంలో పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు,ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు.చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,లక్షెట్టి పేట్ సీఐ నరేందర్,మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ బన్సీలాల్,మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, హిందూ విశ్వపరిషత్ అధ్యక్షులు దీపేష్ రెన్వ,కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట మెడికల్ కాలేజీకి అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ పేరు నామకరణం చేయాలి

## - ఎం సి పి ఐ ( యు ) డిమాండ్
## - ఎం సిపిఐ ( యు ) పోరాటాల ఫలితంగానే మెడికల్ కాలేజ్ నిర్మాణం , భూమి ప్రభుత్వ స్వాధీనం

నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 16(నిజం న్యూస్ )నర్సంపేటలో నిర్మించిన ప్రభుత్వం మెడికల్ కాలేజీకి అసెంబ్లీ టైగర్ ,నర్సంపేట మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి పేరును నామకరణం చేయాలని ఎం సిపిఐ (యు ) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు .తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా నర్సంపేట మండలం , నాగూర్ల పల్లె లో 15 -9 -2024 రోజున గ్రామంలో కొవ్వొత్తులతో అమరులకు నివాళులర్పిస్తూ , ప్రదర్శన నిర్వహించారు .అనంతరం గ్రామ కూడలిలో జరిగిన సభలో కొత్తకొండ రాజమౌళి మాట్లాడుతూ భూమి , భుక్తి ,విముక్తి కోసం , వెట్టిచాకిరీ కి వ్యతిరేకంగా పటేల్ , పట్వారి ,జాగిర్దారి వ్యవస్థను రద్దు చేయాలని అశేష త్యాగాలు చేసి , వేలాది ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రజలకు పంచిన అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ గారి పేరు




భావితరాలకు ఆదర్శంగా ఉండాలంటే , నర్సంపేటలో నిర్మించిన మెడికల్ కాలేజీకి మద్దికాయల ఓంకార్ గారి పేరు నామకరణం చేయడం ఎంతో అవసరమని అన్నారు.1972 నుండి 1994 వరకు నర్సంపేట ప్రజలు ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే కేవలం నర్సంపేట చరిత్రను ఢిల్లీ స్థాయిలో నిలపడమే కాకుండా , యావత్ తెలుగు ప్రజానీకం ప్రజా సమస్యలను తీసుకొని అసెంబ్లీలో గళమెత్తారని అన్నారు .2021లో ఎంసీపిఐ (యు ) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఇప్పుడు నిర్మించిన మెడికల్ కాలేజీ స్థలాన్ని కాపాడాలని అనేక పోరాటాల ఫలితంగా నేడు ఆ భూమి ప్రభుత్వ స్వాధీనం అయిందని , ఎం సిపిఐ ( యు )పోరాట నాయకుల పై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టి , నిర్బంధాలకు గురిచేసిన ప్రభుత్వ భూమిని కాపాడడంలో ఎం సిపిఐ ( యు ) విజయం సాధించింది అన్నారు . ప్రజా పాలన అని చెప్తున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం , ఓంకార్ గారికి సముచిత గౌరవం ఇవ్వాలని , నర్సంపేటలో మూడు ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించి , స్మృతి వనం ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే మరియు ముఖ్యమంత్రి ,మంత్రులు దీనిపై నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ ( యు ) జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం , మండల నాయకుడు అనుమాల రమేష్ ,స్థానిక నాయకులు జవాజి చంద్రమౌళి , కందికొండ నరసింహస్వామి , గుర్రం రవి ,కందికొండ సాంబయ్య , ఆకుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# కురవి పెద్ద చెరువులో మొదలైన గణేష్ నిమజ్జనం...





కురవి,నిజంచెపుతాం, సెప్టెంబర్, 16: శ్రీ వీరభద్ర స్వామి వారి దేవస్థానములో ఏర్పాటు చేసిన శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి విగ్రహానికి 9 రోజులపాటు పూజలు నిర్వహించి,సోమవారం కురవి పెద్ద చెరువులో గణేష్ మహారాజుని నిమజ్జనం చేశారు.మొట్టమొదటగా సాంప్రదాయం ప్రకారం దేవస్థానములో ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తున్న విగ్నేశ్వరుని కి ప్రత్యేక పూజలు నిర్వహించి,మొట్టమొదటిగ నిమజ్జనం చేయటం ఆలయ సంప్రదాయం.ఈ కార్యక్రమానికి కురవి ఎమ్మార్వో ముఖ్యఅతిథిగా విచ్చేసి విఘ్నేశ్వరునికి పూజా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం స్వామివారికి వీడుకోలు పలికారు.తదుపరి నిమజ్జనం కావించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కురవి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్ రాజేందర్ కుమార్,ఎంపీఓ ఎండి గౌస్, కురవి ఈవో విజయలక్ష్మి,కురవి గ్రామ పంచాయతీ మాజీ కార్యదర్శి దివాకర్,గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎర్ర నాగేశ్వరరావు,కురవి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కామిండ్ల ఆనందం,మిరియాల లక్ష్మయ్య,మండల యూత్ అధ్యక్ష అభ్యర్థి డాక్టర్ దడిగల శరత్,బుక్క నాగరాజు,బానోతు లక్ష్మణ్ నాయక్,కానుగంటి వీరన్న,వద్దుల ప్రశాంత్ రెడ్డి,కొణతము వీరన్న,డాక్టర్ దడిగల శరత్, రేష బోయిన రాజు,దైద వీరయ్య, సిలి

# తన కాలనీ వాసుల సహకారం తో దాన గుణం చాటుకున్న కొమ్మవరపు హారిక




స్టేట్ బ్యూరో,సెప్టెంబర్ 16,( నిజ%శీ% న్యూస్) కళ్ళ ముందు, మునుగుతున్న ఇళ్లు.ఆగని కన్నీళు ,.ప్రకృతి కన్నెర్ర చేస్తే ,ధనిక ,పేద తేడా లేదు.ఐనా ఎక్కువ నష్ట పోయింది.కూలి నాలి చేసి,రెక్కలు ముక్కలై,నొప్పుల బాధ భరిస్తూ తెల్లవారి మళ్లా పనుల నిమ్మితం వెళ్లే వారే అంతా, అనుకోకుండా అకస్మాత్తుగా ఉప్పెనలా ఉప్పొంగిన మున్నేరు ఖమ్మం వరద ఉద్రితిలో సర్వం కోల్పోయి కట్టు బట్టలతో రోడ్డెక్కి మౌనంగా రోదించిన కుటుంబాలెన్నోఇట్లా చెప్పుకుంటూ పోతే .ఒక్కొక్కఇల్లాలుది. ఒక్కొక్క బాధ , వారి బాధను కళ్లారా చూసిన ఓ చదువుకున్న గృహిణి .మనం ఏమి చేయలేమా, అని ఎన్నో రాత్రులు ఆలోచించి,తన వీధిలో అంత ఉద్యోగులే వాళ్లందరికీ మనం సహాయం చేద్దాం అని ఇల్లిల్లు తిరిగి, అందరిని అడిగింది.సహాయం చేయకపోగా మనవల్ల ఏమి అవుతుంది.అని నిరాశ పర్చారు.ఐనా వెనకడు వేయలేదు.తన భర్త బంధువుల సహాయంతో 22000 వేలు తను సొంతంగా దాచుకున్న 10000 డబ్బులతో ఫ్యామిలీ మెంబర్స్ 8000 మొత్తం 40000 వేల రూపాయలతో సోమవారం జలగం నగర్ లోతట్టు ప్రాంతాల్లో 40 కుటుంబాలకు ఒక్కొక్కరికి 1000 రూపాయల విలువచేసే నిత్యవసర సరుకులు ,అందజేసినారు..ఆ సాధారణ గృహిణి కొమ్మవరపు హారిక,భర్త కొమ్మవరపు కృష్ణయ్య, టీచర్స్ కాలనీ,పెద్దతండా గ్రామ పంచాయితీ.బియ్యం 5 కేజీలు,కందిపప్పు 1కేజీ,చింతపండు 1కేజీ,ఉల్లిపాయలు1కేజీ,పంచదార 1 కేజీ, టీపోడి 100గ్రాములు, సంతూర్ సబ్బు 1,రిన్ 1,విమ్ 1,ఆయిల్ 1కేజీ చొప్పున ప్రతి ఫామిలీ కి,40 కుటుంబాలకు ఇవ్వడం జరిగింది.పంపిణీ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులుఅంజయ్య,కార్యదర్శి వెంకటేశ్వర్లు. గురవయ్య, మాధవి,గురుస్వామి,రామారావు,కె రామయ్య, కె సామ్యూల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అనాధలకు చేయూతనందిస్తున్న రఘు అభినందనీయుడు



**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి.**

కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్,16:అండదండలు ఆసరా లేని అనాధలకు దాతల సహాయముతో చేయూతనందిస్తున్న గంగనబోయిన రఘు అభినందనీయుడని, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు.కురవి గ్రామానికి చెందిన సామాజిక సేవ తత్పరుడు గంగరబోయిన రఘును సిపిఐ పార్టీ శాలువతో ఘనంగా సన్మానించి,ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ...మండల కేంద్రానికి చెందిన గంగరబోయిన రఘు తన ఇన్స్టాగ్రామ్ లో ఉన్న ఫాలోవర్స్ తో,అనాదల,వికలాంగుల పరిస్థితిని వివరించి వారి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున ఆర్థిక సాయం,వీల్ చైర్లను పంపిణీ చేయడంతో పాటు,భారీ వర్షాలతో అతలాకుతలమైన ప్రజలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం లాంటి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను తను ఒక్కడే నిర్వర్తించడం,తను పేదరికంలో ఉన్నా తన పరిచయాలను తనకు వాడుకోకుండా పదిమందికి సహాయం చేయాలని పెద్ద మనసుతో చేయూతనిస్తూ, కార్యక్రమాలు నిర్వహించడం నిజంగా అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న,బుర్ర సమ్మయ్య, తురక రమేష్,దూది కట్ల సారయ్య,బుడమ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావు పేట నుండి చైతన్య యాత్ర కు బయలుదేరి న ఉద్యమకారులు



చెన్నరావుపేట రిపోర్టర్ సెప్టెంబర్ 16(నిజ%శీ% న్యూస్ )చెన్నారావు పేట నుండి నర్సంపేట కు విచ్చేయుచున్న తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల చైతన్య బస్సు యాత్ర ను విజయవంతం చేయుటకు అధికసంఖ్యలో బయలుదేరిన ఉద్యమకారులు ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షు లు మల్లాడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొడగాని రాజీరు,మాట్లాడుతూ తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమకారుల కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారు లకు ఇచ్చిన హామీని 250 గజాల ఇండ్ల స్థలం డబుల్ బెడ్రూం,25000 వెల పెన్షన్, హెల్త్ కార్డ్స్, గుర్తింపు కార్డ్స్,వీరితోపాటు బస్ పాస్ లను వెంటనే నెరవేర్చాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మీడియా జిల్లా ఇంచార్జి యాదగిరి,గౌరవ అధ్యక్షుడు అంగోతు వీరాసింగ్ మండల అధ్యక్షులు ఉప్పునుతుల లింగమూర్తి, ఉపాధ్యక్షులు అడుగుల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి లక్మన్,శీలం రాజు,అశోక్,గణేష్,రాజ్ కుమార్,చంద్రు,పోశాలు,గడ్డం రాజు,శంకర్ లింగం,చక్ర నాయక్,జటోతు యాకుబ్ , కుస సుదర్శన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మనసున్న మహారాజు శ్రీ మద్దికుంట్ల రంగారెడ్డి

కురవి,నిజంచెపుతాం, సెప్టెంబర్, 16: కురవి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో ఇటీవలే స్వర్గస్తులైన (అక్కి ఎల్లమ్మ, వడ్లకొండ సైదమ్మ) కుటుంబాలను అలాగే అకాల వర్షాల వలన ఇబ్బంది పడిన కుటుంబాల సమస్యను మన దేశ్ ముఖ్ ద్వారా తెలుసుకున్న గ్రామ పెద్దలు శ్రీ మద్దికుంట్ల రంగారెడ్డి స్పందించి వెంటనే ఆ నాలుగు కుటుంబాలకు 25,కేజీల బియ్యం చొప్పున పంపిణీ చేయడం జరిగింది.అలాగే ఆ కుటుంబాలను పరామర్శించి వారికి అన్నివిధాలా ఆదుకుంటామని ధైర్యం చెప్పి ఎమ్మెల్యే రామచంద్రనాయక్ దృష్టికి కూడా తీసుకువెళతం అని వారికి బియ్యం అందించడం జరిగింది.వారి పెద్ద మనస్సుకి మన అయ్యగారిపల్లి గ్రామ ప్రజల తరుపున ధన్యవాదములు,ఈ కార్యక్రమంలో నూకల నాగన్న,వడ్లకొండవీరమల్లు,రాములు,వెంకన్న,శరత్,దూదిమెట్ల కార్తీక్,షాగాని రమేష్,బొల్లు సాయి,చిరు,బుర్రఉదయ్,వినయ్,రాకేష్,నవేశ,భార్గవ్ మరియు గ్రామ వాసులు పాల్గొన్నారు.

# నిమజ్జన కార్యక్రమాన్ని పరిశీలించిన కురివి ఎస్సై




కురవి, నిజంచెపుతాం, సెప్టెంబర్, 16: మహబూబాబాద్ జిల్లా కురివిలోని పెద్ద చెరువులో గణేష్ నిమజ్జనానికి సంబంధించిన అన్ని కార్యక్రమాల్లో ఏర్పాట్లు చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ సునీల్ కుమార్, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# పేరూరు ఆశ్రమ పాఠశాల మెడికల్ క్యాంపు



వాజేడు మండల ప్రతినిధి సెప్టెంబరు 16 నిజం న్యూస్ కలెక్టర్ సారు మరియు డీఎంహెచ్ఓ గారి ఆదేశాల మేరకు వాజేడు మండలకేంద్రంలో పేరూరుబాయ్స్ హాస్టల్ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాల భాగంగా ఒకటో తరగతి నుండి పదవ తరగతి పిల్లలకు వైద్య పరీక్షలు చేయడం జరిగింది విద్యార్థులకు వచ్చే సీజన్ వ్యాధుల గురించి మలేరియా చికెన్ గున్యా డెంగ్యూ టైఫాటు దగ్గు జలుబు దోమల వలన జాగ్రత్తగా ఉండాలని ఆశల చుట్టూ పక్కల నీరు నిలువ ఉండకుండా ఉండాలని వారింటికి చెప్పడం జరిగింది పిల్లలకు తడిగా ఉండే వస్తువులు వాడటం వలన ఎలర్జీ ఫామ్ అవుతుంది దగ్గు జలుబు ఒకరిని కి వచ్చినచో అది అందరికీ వ్యాపిస్తుంది కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ రహిల్ హెల్త్ అసిస్టెంట్ శ్రీను ఏఎన్ఎం మరియు ఆశ కార్యకర్తల పాల్గొనడం జరిగింది

# మండేపెల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలపై సిపిఎం పోరాటంతో కదిలిన జిల్లా అధికార యంత్రాంగం

**- వారం రోజుల్లోపు ప్రత్యేక అధికారిని నియమించి మౌలిక సదుపాయాల నిర్వహణ చేపడతామని కలెక్టర్ హామీ**

**- కలెక్టర్ గారు ఇచ్చిన హామీని అమలు చేయాలి , ఉపాధి కల్పన కొరకు కూడా చర్యలు చేపట్టాలి**

**- సిపిఎం పార్టీ తంగళ్ళపల్లి మండల కార్యదర్శి కోడం రమణ డిమాండ్**

తంగళ్లపల్లి, సెప్టెంబర్ 16(నిజం చెపుతాం)తంగళ్ళపల్లి మండలం మండేపల్లి కేసీఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో నెలకొన్న సమస్యలపై సోమవారం రోజున జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కెసిఆర్ నగర్ కాలనీ కి వెళ్లి సమావేశం ఏర్పాటు చేసి అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులతో పాటుగా సిపిఎం పార్టీ నాయకులు కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్య మరియు ఉపాధి ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని అదేవిధంగా కాలనీ వాసులందరికీ ఉపాధి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేసి వారికి వినతిపత్రం అందించడం జరిగిందిఈ సందర్భంగా సిపిఎం పార్టీ తంగళ్ళపల్లి మండల కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ గత ప్రభుత్వం సిరిసిల్లలో ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సిరిసిల్ల పట్టణానికి చాలా దూరంగా నిర్మించి ఇచ్చారని అప్పటినుండి కాలనీ వాసులకు సంబంధించిన మౌలిక సదుపాయాలు కల్పిన మున్సిపల్ ద్వారానే చేపట్టడం జరిగిందని ప్రస్తుతం మున్సిపల్ ద్వారా నిర్వహణ బాధ్యతలు గత 15 రోజుల నుంచి చేపట్టకపోవడం వలన మంచినీరు రాక పారిశుద్ధ్య నిర్వహణ లేక వీధిలైట్లు లేక చెత్తాచెదారంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నిన్నటి రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం కాలనీవాసులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించి సమస్యలను పరిష్కరించుకోవడంలో భాగంగా పోరాట కార్యాచరణ రూపొందించడం జరిగిందని ఈ సందర్భంగా నిన్న ఆదివారం రోజు ప్రభుత్వం సెలవు దినమైన సరే మధ్యాహ్నం సిరిసిల్ల ఆర్డిఓ గారు తంగలపల్లి ఎంపీడీవో గార్లు కాలనీకి వచ్చి సమస్యలు తెలుసుకున్నారని ఈరోజు ఉదయమే జిల్లా కలెక్టర్ గారు అధికారులతో కలిసి వచ్చి సమస్యలు తెలుసుకుని వెంటనే ప్రభుత్వపరంగా కాలనీకి ప్రత్యేక అధికారిని నియమించి మౌలిక సదుపాయాల నిర్వహణ చేపడతామని , స్మశాన వాటిక స్థలం , బస్సు సౌకర్యం తో పాటుగా ఇతర మౌలిక సదుపాయాలన్నింటినీ కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.. సమస్యలు తమ దృష్టికి రాగానే స్పందించి కాలనీలో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్ గారికి కాలనీవాసులందరి తరపున సిపిఎం పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు



తెలియజేశారు.అదే సందర్భంగా కలెక్టర్ గారు ఇచ్చిన హామీ ప్రకారం వారం రోజుల్లోపు ప్రత్యేక అధికారిని నియమించి నిర్వహణ బాధ్యతలను అప్పగించాలని అదేవిధంగా ఉపాధి కల్పన గురించి కూడా చర్యలు తీసుకోవాలని అన్నారుఈ కార్యక్రమంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గారితో పాటుగా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి గారు , స్థానిక ఎమ్మార్వో గారు , సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ గారు , సంబంధిత అధికారులు , సిపిఎం , కాంగ్రెస్ పార్టీ నాయకులు కెసిఆర్ నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు

# తెలంగాణ రైతంగా సాయుధ పోరాట యోధులు కమ్యూనిస్టులే

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముషం రమేష్**

ఇల్లంతకుంట,సెప్టెంబర్ 16(నిజం చెపుతాం)సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతంగా సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా సోమవారం రోజున ఇల్లంతకుంట మండలం గాలిపెల్లి గ్రామంలో గల కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి స్థూపానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముషం రమేష్ గారు హాజరయ్యారుఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూషం రమేష్ మాట్లాడుతూ భూమికోసం ,భుక్తి కోసం , వెట్టి చాకిరీ విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ భూస్వాములు , రజాకార్లు , దేశ్ముకులకు వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు , తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన కమ్యూనిస్టు ఉద్యమ నాయకులు మాజీ ఎంపీ,ఎంఎల్ఏ కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి గారి ఆశయ సాధనకై యువత ముందు నడవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతంగా సాయుధ పోరాట యోధుడు మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి గారని నిరంతరం ప్రజల కోసం అలుపెరుగని పోరాటం చేసిన కార్మికుల సమస్యలపై అసెంబ్లీ, పార్లమెంటులో గొంతెత్తిన ఎర్రజెండా వారసుడు బద్దం ఎల్లారెడ్డి గారు అని కొనియాడారు. మట్టి మనుషులు చేసిన మహోన్నత పోరాటమే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని కొనియాడారు అటు పోరాటం వల్లనే నిజాం ప్రభుత్వం భారత ప్రభుత్వంలో తెలంగాణ సంస్థానాన్ని విలీనం చేయడం జరిగిందని తెలంగాణ సాయుధ పోరాటంతో సంబంధంలేని బిజెపి సెప్టెంబర్ 17 విలీన దినోత్సవాన్ని తెలంగాణ విమోచన దినోత్సవం పేరుతో వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తూ పోరాట అమరులను స్మరించుకుంటూ వారికి ఘనమైన నివాళులు అర్పిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 10 నుండి 17 వరకు తెలంగాణ విలీన వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే తెలంగాణ విలీన వారోత్సవాలను ప్రారంభించడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 13 నుండి 16 వరకు జిల్లాలో తెలంగాణ సాయుధ పోరాట స్థూపాలను సందర్శిస్తూ వారికి ఘన నివళ్ళు అర్పిస్తూ సభలు సమావేశాలు నిర్వహించి సెప్టెంబర్ 17న జిల్లా కేంద్రంలో ముగింపు బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి సభకు ముఖ్య అతిథులుగా సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు టీ.స్కైలాబ్ గారు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ



కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్, సీఐటీయూ మండల అధ్యక్ష,కార్యదర్శి వారుకోలు మల్లయ్య, సావనపెల్లి రాములు, సీపీఎం పార్టీ జిల్లా నాయకులు గురుజాల శ్రీధర్ ,రామంచ అశోక్, ప్రభాకర్, పెండల అధిత్య, చిగుర్ల అనిల్, నరేష్, చందు తదితరులు పాల్గొన్నారు

# గోదావరిఖని నడిబొడ్డున గణనాథుల సాక్షిగా అధికార కాంగ్రెస్ పార్టీ ఫెక్సీల చిల్లర రాజకీయం

రామగుండం సెప్టెంబర్ 16, నిజం న్యూస్. స్థానిక రామగుండం కార్పోరేషన్,గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఫ్లెక్సీ హోల్డింగ్ కు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ సెప్టెంబర్ 10 తారీఖు నుండి సెప్టెంబర్ 17 వ, తేదీ వరకు రోజుకు 1000 రూపాయల చొప్పున చెల్లించి ఫ్లెక్సీ బోర్డులను గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేయడం జరిగింది.ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ...15 సెప్టెంబరు రాత్రి గోదావరిఖని పట్టణం నుండి నిమజ్జనానికి తరలుతున్న గణనాథులకు స్వాగతం పలుకుతూ ఎన్సీపీ పార్టీ నాయకులు ఫ్లెక్సీని ఏర్పాటు చేయడం జరిగిందని,16వ తారీఖు ఉదయం 11గంటల వరకు ఉన్న ఫ్లెక్సీని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిపక్ష పార్టీ ఎన్సీపీ ఫ్లెక్సీలకు అనుమతి ఉన్నా, అకారణంగా ఏజెన్సీని బెరింపులకు గురిచేస్తూ,ఎన్సీపీ పార్టీ ఫ్లెక్సీపై కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారని,ఇదేమని ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరింపులు గురిచేస్తున్నారని,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామంటూ కార్యకర్తలను బెదిరిస్తున్నారని,ప్రతిపక్షం...అధికార పక్షం ...రెండు ఉంటేనే ప్రజాస్వామ్యం అని,అసలు ప్రతిపక్ష పార్టీలు కనపడకూడదు అంటే అది రాచరికమా? డిక్టేటర్ షిప్ ఆ?" అని ప్రశ్నించారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారని,రాబోవు



కార్పోరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని,గణనాథుల నిమజ్జనానికి తరలుతున్న సందర్భంగా పోలీసులకు సహకరించాలని ఎలాంటి నిరసన కార్యక్రమాలు చేయలేదని,ప్రజలను ఇబ్బంది పెట్టే కార్యక్రమం ఎన్సీపీ పార్టీ ఎన్నడూ చేయదని అన్నారు.ఈ సందర్భంగా ఎన్సీపీ నాయకులు చెన్నూరి నాగరాజు,నాగుల శివకుమార్,మొలుగూరి మహేష్, యండి.ముజాహిద్, తాటిపల్లి ప్రవీణ్ తదితరులు అసహనం వ్యక్తం చేశారు.

# 10వ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ క్రీడా పోటీల పోస్టర్ ఆవిష్కరణ

సిరిసిల్ల, సెప్టెంబర్ 16(నిజం చెపుతాం) సిరిసిల్ల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఈ నెల 21వ తేదీ నుండి 23 వరకు జరిగే 10వ రాష్ట్రస్థాయి జూనియర్ బాల బాలికల సాఫ్ట్ బాల్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ పోస్టర్ ని జిల్లా ఎస్ పి అఖిల్ మహాజన్ గారి చేతుల మీదుగా సోమవారం రోజున ఆవిష్కరణ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య, కార్యదర్శి బి.రాజశేఖర్, జె.కృష్ణ హరి, సాయి, దేవరాజు, రాజ్ కుమార్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల వెన్నంటుండి అందరి బాగోగులను చూసుకునే ప్రజా నాయకుడు జిఎంఆర్

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల సురేంద్రనాథ్ రెడ్డి**



దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 16 (నిజం న్యూస్) ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల సురేంద్రనాథ్ రెడ్డి అన్నారు. కొత్తకోట మండల పరిధిలో కనాయపల్లి గ్రామంలో కొందరు అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక పరిస్థితులు తాళలేక సీఎంసహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తోట నరసింహ , దారమోని భారతి , మహేశ్వరి , నక్కల కవితలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గ ప్రజల వెన్నంటూ ఉంటూ ప్రజల బాగోగులను తెలుసుకుని అండగా నిలిచే ఎమ్మెల్యే జిఎంఆర్ కు ప్రజల తరఫున కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల సురేంద్రనాథ్ రెడ్డి , గ్రామ ఉపసర్పంచులు గోకరయ్య లక్ష్మీనారాయణ గ్రామ అధ్యక్షుడు పగల రాములు ఉపాధ్యక్షుడు బొజ్జన్న లబ్ధిదారులు తోట నరసింహ దారమౌని భారతి మహేశ్వరి నక్కల కవిత తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకోటలో ఘనంగా మిలాద్-ఉన్-నబీ పర్వదిన వేడుకలు







దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 16 (నిజం న్యూస్) మహమ్మద్ జయంతిని పురస్కరించుకొని మత సామరస్యానికి ప్రతీకగా కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని చౌరస్తాలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని వారి సేవలందించారు. ముస్లింలకు అత్యంత పవిత్రమైన ఈద్-ఏ-మిలాద్-ఉన్-నబీ పర్వదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పల్లెపాగ ప్రశాంత్, జిల్లా కార్యదర్శులు ఎన్ జే బోయజ్, పాపయ్య గారి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, కొత్తకోట మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు జేయం. మీషేక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి లతీఫ్, కొత్తకోట మండల సీనియర్ నాయకులు సలీం ఖాన్, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, జెసిబి రాములు, కదిరే సాయిలు యాదవ్, ముజీబ్, టైలర్ రబ్బాని, టైలర్ గఫర్,ఫయాజ్, కొత్వల్ చోటు ,ఇజాజ్ అలీ, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు ముస్తఫా, దేవరకద్ర జిఎంఆర్ సోషల్ మీడియా కన్వీనర్ నవీన్ కుమార్ ముస్లిం యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా మాజీ ఎమ్మెల్యే అయ్యప్పకు ఘన నివాళులు





దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 16 (నిజం న్యూస్) వనపర్తి మాజీ ఎమ్మెల్యే పొగాకు అయ్యప్ప 13వ వర్ధంతి సందర్భంగా పట్టణ కేంద్రంలోని చౌరస్తాలో గల అయ్యప్ప విగ్రహానికి పార్టీలకతీతంగా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నియోజకవర్గంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. అంతేకాకుండా కొత్తకోట మున్సిపల్ పట్టణంలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ వైద్యశాల , పాఠశాల బస్టాండ్ , బీడీ దావకాన వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అయ్యప్ప కుటుంబ సభ్యులతో పాటు..వివిధ పార్టీల నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు పాటించండి

### - బీఆర్ఎస్ పార్టీ జిల్లాఅధికార ప్రతినిధి లకావత్



భద్రాచలం సెప్టెంబర్ 16 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జూలూరుపాడువినాయక నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధివైరానియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు సూచిస్తున్నారు.ముఖ్యంగా నిమజ్జనానికి వెళ్లేవారు చెరువు లోపలికి వెళ్లొద్దనిహెచ్చరిస్తున్నారు. పోలీసుల సూచనలు పాటించాలని స్పష్టం చేస్తున్నారు.చెరువులల్లో అధికారులు సూచించిన చోట మాత్రమే నిమజ్జనం చేయాలని స్పష్టం చేస్తున్నారు.ఊరెగింపు సమయంలో విగ్రహం వెళ్లే దారిలో విద్యుత్ తీగలు తగలకుండా సంబంధిత శాఖల సమన్వయంతో చూసుకోవాలన్నారు. చిన్నపిల్లలు నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు పాటించాలని తల్లిదండ్రులు,పెద్దల పర్యవేక్షణలోఉండేలాచూసుకోవాలని అన్నారు.పారిశుద్యంవిషయంలో జాగ్రత్తలుతీసుకోవాలిసూచించారు. ఎప్పటికప్పుడు పారిశుధ్యం మెరుగు పరచాలని సిబ్బందినీ ఆదేశించారు.

## ఇల్లందు ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేసిన రేషన్ డీలర్లు...

### - మానిఫెస్టోలో ప్రకటించినట్లు రేషన్ డీలర్ల లకు ఐదు వేలవేతనం అమలు చేయాలి.



భద్రాచలం సెప్టెంబర్ 16( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రేషన్ డీలర్ల సంక్షేమ సంఘము అధ్యక్షులు ఊకే శేఖర్ రావు ఆధ్వర్యంలో ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనుకయ్య కి మానిఫెస్టోలో ప్రకటించినట్లు రేషన్ డీలర్ల లకు ఐదు వేల వేతనం అమలు చేయాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాగే, పౌరాసఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు ఊకె శేఖర్ రావు, టేకులపల్లి మండల అధ్యక్షులు అంగోత్ సంతులాల్, జిల్లా సహాయ కార్యదర్శి అజ్మీరా రామ, జిల్లా ప్రచార కార్యదర్శి వి. వెంకటేష్, డీలర్స్ జి.కళ్యాణ్, ఎస్. దుర్గ రావు తదితరులు పాల్గొన్నారు.

## త్రికూట దేవాలయంలో చిత్ర యూనిట్ పూజా కార్యక్రమం

### - లోకల్ టాలెంట్ తో సినిమా ప్రయత్నం



చర్ల, సెప్టెంబర్ 16 ( నిజం న్యూస్ ) : ఎఫ్ ప్లస్ ఎఫ్ ఇస్ ఈక్వల్ టు మై ఫ్యామిలీ మూవీ షూటింగ్ ప్రారంభం ఎంసీఏ బాయ్స్ క్రియేషన్స్, మహేష్ నిర్మాణ సారధ్యంలో కుటుంబ కథ నేపథ్యంలో గొప్ప సందేశాత్మక చిత్రం షూటింగ్ సంబంధించిన పూజా కార్యక్రమాన్ని చర్ల మండల కేంద్రంలోని త్రికూట దేవాలయంలో ఘనంగా ప్రారంభించారు, ఈ సందర్భంగా డైరెక్టర్ భార్గవ్ మాట్లాడుతూ మినీ మూవీ చక్కని కదా అంశంతో కుటుంబ కథ సన్నివేశాలతో అద్భుతంగా కథ వచ్చిందని దీన్ని తెరమీదకి తీసుకొచ్చే అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని,సోమవారం త్రికూట దేవాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి మొదటి క్లాప్ కొట్టి షూటింగ్ కార్యక్రమాన్ని పూజతో ప్రారంభించామని, గణపతి నిమజ్జన కార్యక్రమాలు అనంతరం త్వరలోనే షూటింగ్ ప్రారంభం అవుతుందని, లోకల్ టాలెంట్ తో మినీ మూవీ తీసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, దీనికి చర్ల మండలంలోని అధికారులు రాజకీయ నాయకులు ప్రజల సహాయ సహకారాలు అవసరమని మీ అందరి దీవెనలతో ఈ చిత్రాన్ని నిర్విరామంగా షూటింగ్ జరిపి విజయవంతంగా ముగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని డైరెక్టర్ వి భార్గవ్ తెలియజేశారు, అయితే నేడు యువత కుటుంబంలో ఎలా పెరగాలి సమాజం పట్ల ఎలా గౌరవంగా బాధ్యతగా ఉండాలి అనే ప్రధాన అంశాలతో కుటుంబ కథా చిత్రాన్ని త్వరలో మీ ముందుకు తీసుకొస్తున్నామని చిత్ర యూనిట్ ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ సినిమాకి నిర్మాత కె.మహేష్ ఎంసీఏ బాయ్స్ క్రియేషన్స్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.కెమెరా మ్యాన్ కె. నవీన్ఎడిటర్ వెంకట్ సీనియర్ నటులు షార్ట్ ఫిలిం బెస్ట్ యాక్టర్ అవార్డు గ్రహీత జి .లక్ష్మణ్ కుమార్ ప్రముఖ ప్రధాన పాత్రలో ఈ సినిమాలో నటిస్తున్నారు, ముహూర్తం షార్ట్ చేయడానికి సహకరించిన చర్ల లోని ప్రసిద్ధి చెందిన త్రికూట దేవాలయం కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ధన్యవాదాలు తెలియజేశారు, ఈ చిత్రంలో నటి నటులు భార్గవ్, వంశీ, ప్రేమ్, ఈశ్వర్, లవన్ చంద్ర, సమీర్,చైతురావు, ఫర్జానా, లోహిత, మనీషా, హేమ సాద్విక, స్రవంతి. బేబీ సుగీతిక తదితరులు ఈ సినిమా నటిస్తున్నారు

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం




(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 16 వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము ఎకో పార్క్ కలకొండ శీను శ్రీధర్ వాకింగ్ గ్రూప్ సభ్యులు నమోదు చేసుకోవడం జరిగింది పాలిటెక్నిక్ గ్రౌండ్ మార్నింగ్ వాకర్స్ నమోదు చేసుకోవడం జరిగింది భారత ప్రధాని దేశ నరేంద్ర మోడీగారు కేంద్ర ప్రభుత్వం పథకాలు సభ్యత్వ నమోదులో నెంబర్లు 8800002024 మిస్డ్ కాల్ ఇస్తే దీంట్లో మన యొక్క పూర్తి బయోడేటా పెట్టాలి కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా వారికి వారి ఇంటికే వస్తాయి నరేంద్ర మోడీ చెప్పింది చేస్తాడు కాంగ్రెస్ ప్రభుత్వము ఆరు గ్యారంటీలు అని చెప్పి గద్దెనెక్కి ప్రజలకు ఒక్క హామీ కూడా నిజాయితీగా నెరవేర్చలేదు దాదాపు 9 నెలలు అవుతున్న ఇంతవరకు రేషన్ కార్డులో ఇవ్వలేదు మహిళ లకు గ్యాస్ 500 రూపాయలకే సిలిండర్ ఇస్తానని ప్రకటనలు చేసి మభ్యపెట్టి ఓటు వేసి కాంగ్రెస్ వారు ఇంతవరకు మాట నెరవేర్చలే. ఇప్పుడు హైడ్రా అని చెప్పి ప్రజలను ఇల్లు కట్టుకున్న తర్వాత ఇల్లు కూలగొట్ట తానని భయభ్రాంతులను చేస్తున్నారు పేదలు మల్ల ఇల్లు కట్టుకున్న తర్వాత వారు లక్షల రూపాయలు పెట్టి కట్టుకుంటారు మరి ఏ విధంగా ప్రజల పొట్ట కొడతావు అప్పటి మున్సిపాలిటీలు పర్మిషన్ ఎందుకు ఇచ్చారు టాక్సీలు కట్టించుకొని ఇప్పుడు ఇల్లును పూల కొట్టడానికి హైడ్రా అని చెప్పి ప్రజలను భయపెడుతున్నారు బిజెపిసభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరరూ నమోదుచేసుకోవడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ పాల్గొన్నారు

# వీర తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట వార్షికోత్సవ సభ

### - సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి

భద్రాచలం సెప్టెంబర్ 16 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల పోరాట స్ఫూర్తితో వర్గ పోరాటాలు సాగించాలని సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు అధ్యక్షతన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ సభ జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం,ముక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన వీరోచిత పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమనిఅన్నారు.కమ్యూనిస్టులనాయకత్వంలో పేదలు సంఘటితమై దొరలు,భూస్వాములు, జాకీర్దారులు దేశముక్కులు, పటేల్ పట్వారిలు, అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటు సాగిందని అన్నారు. ఎర్రజెండానాయకత్వంలో సాగిన ఈ పోరాటంలో మూడువేల గ్రామాల్లో స్వతంత్ర పాలనకు పిలుపునిచ్చారని, 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని అన్నారు. దేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15న వచ్చినప్పటికీ తెలంగాణ హైదరాబాద్ సంస్థానానికి సంవత్సరం తర్వాత 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో విలీనం చేయడం ద్వారా స్వాతంత్రం వచ్చిందని అన్నారు. నైజాం నిరంకుశ పాలకు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు సాగించిన వీర తెలంగాణ రైతాంగ పోరాటం ఫలితంగానే తెలంగాణ ప్రాంతం భారతదేశంలో విలీనం అయింది అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంతో ఏమాత్రం సంబంధంలేని బిజెపి, ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థలు చరిత్రను వక్రీకరించి వీరోచిత పోరాటానికి మతం రంగు పులిమి రాజకీయ ప్రయోజనం పొందాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి భూస్వాములకు బడా కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడం కోసమే తాపత్రయ పడుతున్నదని విమర్శించారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4000 మంది కమ్యూనిస్టు యోధులు ప్రాణాలు అర్పించారని, సాయుధ పోరాటానికి వారసులుకమ్యూనిస్టు లేననిఅన్నారురాబోయే కాలంలో విస్తృతంగా ప్రజా పోరాటాలు వర్గ పోరాటాలు సాధించడమే వీర తెలంగాణ పోరాట యోధులకు మనం ఇచ్చే నివాళి అని ఆయన




పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు బండారు శరత్ బాబు, పి సంతోష్ కుమార్, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి.సీతాలక్ష్మి, కోరాడ శ్రీనివాస్, జీవనజ్యోతి, సిహెచ్ మాధవరావు, వుస్తెల జ్యోతి, నాయకులు గౌతమి ఏ.జే, మచ్చా రమాదేవి, డి రామకృష్ణ, కాకా రమణ, కనక గడ్డం.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘననాథునతులను దర్శించుకూన డోకురి ప్రభాకర్ రెడ్డి

కల్వకుర్తి తలకొండపల్లి సెప్టెంబర్ 16 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతం ): తలకొండపల్లి మండలం పరిధిలోని వెల్జాల్ గ్రామంలో భవాని మాత ఆలయంలో నెలకొల్పిన ఘననాథునికి, ఒకటో వార్డులోని ఘణనాథునికి, మూడో వార్డులోని ఘననాతునికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆహ్వానం మేరకు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఘననాథునతులను దర్శించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొని దర్శించుకున్న వారు , అర్చకులు జి.శ్రీనివాసమూర్తి గ్రామస్తులు మాజీ ఎంపీటీసీ మల్లెకేడి అంబాజీ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, సి వెంకట్ రెడ్డి,ఏ వెంకటరెడ్డి, డి తిరుపతి రెడ్డి, బి నర్సింలు, ఎంఎ అజీజ్, , ఎం అశోక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బాస్, ఇట మోని మారుతి, జి శేఖర్, బి ఆంజనేయులు, ఏ రాజేష్ గౌడ్, ఏం రమేష్, ఎల్ . అజయ్



,ఎల్ మల్లేష్, పి వేణు, ఏ అరుణ్ గౌడ్, బి రాజు, బి వెంకటయ్య, జి శంకర్,బి వినోద్, ఎల్ కుమార్ ఎల్ దేవేందర్, బి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించిన మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్

కల్వకుర్తి కడ్తాల్ మండల్ సెప్టెంబర్ 16 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ): కడ్తాల్ మండలం పరిధిలోని న్యామంతపూర్ గ్రామంలో జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అన్నప్రసాద కార్యక్రమం అన్ని దానంలోకెల్లా అన్నదానం గొప్పదని అన్నారు పెద్దలు. పెద్దోళ్ళు చెప్పినట్టుగానే జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ పేద వాళ్లకు నిరంతరం అండగా ఉంటుంది. కడ్తాల్ మండలం పరిధిలోని లోని న్యామంతాపూర్ గ్రామంలో వినాయకుని నిమజ్జనం సందర్భంగా జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ అన్న ప్రసాద కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం దశరథ్ నాయక్ స్థానికులతో కలిసి అక్కడే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గోపాల్ ,నాయకులు వెంకటేష్, జంగయ్య,కృష్ణయ్య, జానకిరామ్, మల్లేష్,శ్రీను, రమేష్, శ్రీశైలం, బాల చారి రవి, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు





## పండగలు మతసామరస్యానికి ప్రతీకలు:- ఎమ్మెల్యే మేఘారెడ్డి

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్16 మనసంస్కృతికి సాంప్రదాయాలకు ఆనవాలైన పండగలు మతసామరస్యానికి ప్రతీకలని పండగలు నిర్వహించుకోవడం వల్ల మనుషుల మధ్య ఐక్యత నెలకొంటుందని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారు. మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ముస్లిం సోదరులు నిర్వహించుకునే "మిలాద్ ఉన్ నబి" సందర్భంగా సోమవారం వనపర్తి పట్టణంలోని గాంధీచౌక్ లో గల మహమ్మదీయ మసీదులో చేపట్టిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొని ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అందుకు సానుకూలంగా స్పందించి ఆయన త్వరలోనే సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్లచందర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, అబ్బుభాకర్ బీన్ మహమ్మద్, అబ్బు ఖాసిం, తస్లీమ్,అస్లాబీన్ ఇస్మాయిల్, కౌన్సిలర్లు బి వెంకటేశ్వర్లు సుమిత్ర యాదగిరి ఎల్ఐసి కృష్ణ భాషా నాయక్ నక్క రాములు లక్ష్మీ రవి



యాదవ్.అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కాంగ్రెస్ మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి ఎస్ ఎల్ ఎన్ రమేష్ మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు సోషల్ మీడియా ద్యారపోగు వెంకటేష్ ముస్లిం సోదరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం అక్రమ అమ్మకాలను అరికట్టాలి

### -సిపిఐ జిల్లా సమితి సభ్యులుతూము రోషన్ కుమార్.




బోనకల్: సెప్టెంబర్ 16. నిజం చెపుతాం :మండలంలోని 21 గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా విచ్చలవిడిగా జరుగుతున్న మద్యం అక్రమ అమ్మకాలను అరికట్టాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని రాయన్నపేట తూము ప్రకాష్ భవన్లో విలేకరుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం దుకాణ షాపుల నుండి ఒక్కో క్వార్టర్ బాటిల్స్ ను ఎంఆర్పిల కంటే అదనంగా రూ.20 తీసుకొని పెద్ద సంఖ్యలో బెల్ట్ షాపుల నిర్వాహకులకు అక్రమంగా అమ్మకం చేస్తున్నారని తెలిపారు. ఫలితంగా గ్రామాల్లో విచ్చలవిడిగా అమ్మకాలు జరిపి ప్రజల ఆరోగ్యాలతో అడుకుంటున్నారని, మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఎక్సైజ్ అధికారులకు గ్రామాల్లో మహిళలు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. అర్ధరాత్రి అయినా, తెల్లవారుజామునా బెల్ట్ షాపులు గ్రామాల్లో 24/7 సర్వీసులా అందుబాటులో ఉంచి ప్రజల ఆరోగ్యాలను తూట్లు పొడుస్తున్నాయన్నారు. వీటివల్ల మద్యానికి బానిసై అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలను నివారించవలిసిన అధికారులు బెల్ట్ షాపుల నిర్వాహకుల నుండి నెలవారి మూమూళ్ల మత్తులో ఉన్నారని ఆరోపించారు. ఏ బెల్ట్ షాపు నుండి మామూల అందలేదో ఆ షాపును టార్గెట్ చేసి వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. ఇప్పటికైనా బెల్టా షాపులను గ్రామాల నుండి తొలగించి ఆరోగ్య పల్లెలుగా మార్చాలని సంబంధిత అధికారులను కోరారు. తొలగించన యెడల రానున్న రోజుల్లో బెల్ట్ షాపులను నిర్మూలించడానికి భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున్న గ్రామాల్లో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ఏలూరు పూర్ణచంద్రరావు, మండల నాయకులు వల్లబోయిన వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## పడకల్ గ్రామంలో నీటి శుద్ధి కేంద్ర పనులు ప్రారంభించిన డోకూరి ప్రభాకర్ రెడ్డి



కల్వకుర్తి తలకొండపల్లి సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం ):- తలకొండపల్లి మండలం పరిధిలోని పడకల్ గ్రామంలో నీటి శుద్ధి కేంద్రం లేక గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి దృష్టికి తేవడం జరిగింది. వెంబడే స్పందించిన ప్రభాకర్ రెడ్డి గ్రామంలో నీటి శుద్ధి కేంద్రం నిర్మాణం కోసం గ్రామ నాయకులు ప్రజల సమక్షంలో భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ జోగు రమేష్, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ శ్రీశైలం యాదవ్, సంఘయపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యాప తిరుపతి రెడ్డి , బురిగల నరసింహ,మాజీ వార్డు సభ్యులు రమేష్, పెద్దయ్య యాదవ్, తిరుపతయ్య గౌడ్, రామస్వామి, ఎండి గౌస్, ఇవ్వగల నరసింహ, రమేష్, కృష్ణ ,బషీర్ ,ఖలీల్, జొాలం కృష్ణ, సాకలి సత్తయ్య జోగు విజయకుమార్ , చందు,జోగు రామచంద్రుడు బి కర్ణాకర్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీం సోదరులకు మిలాద్ - ఉన్ - నబీ శుభాకాంక్షలు

### - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



కల్వకుర్తి సెప్టెంబర్ 16 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):-కల్వకుర్తి పట్టణ ముస్లిం ప్రజలకు మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ముస్లిం సోదరులు, సోదరీమణులందరికి. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.మహమ్మద్ ప్రవక్త బోధించిన సబ్ర్ (సహనం), సిద్క్ (సత్యనిష్ట) తహారత్ (పవిత్రత) జకాత్ (సహాయం) రహ్మా (దయ) అనే పంచ సూత్రాలు మానవీయ జీవితానికి బాటలు వేస్తాయని ఆయన అన్నారు.ప్రతీ ముస్లీం సోదరుడు ఆ ప్రవక్త ప్రవచించిన సన్మార్గాలను పాటిస్తూ పవిత్ర మిలాద్-ఉన్-నబీ పండగను జరుపుకోవాలని ఆయన సూచించారు.

## ఘనంగా మిలాద్-ఉన్-నబి వేడుకలు

(నిజం న్యూస్) గోపాల్పేట మండల్ రిపోర్టర్ సెప్టెంబర్ 16 గోపాల్పేట మండల కేంద్రంలో జామియ మసీదులో నిన్న రాత్రి మిలాద్-ఉన్-నబీ సందర్భంగా జాగరణం చేయడం జరిగింది మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా జరుపుకునే పండుగ. ముస్లిం సోదరులకు అత్యంత విలువైనది. మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా జామే మస్జిద్ లో అన్నదానం చేయడం జరిగింది కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు

## వెల్దండ మండలంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆకస్మిక పర్యటన







కల్వకుర్తి వెల్దండ సెప్టెంబర్ 16 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండ మండల కేంద్రంలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి ఆకస్మికంగా పర్యటించారు. ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది ఆశావర్కర్ల తో మాట్లాడిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సీజనల్ వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించి మెడిసిన్స్ ఇవ్వాలని కోరారు. అనంతరం ఇటీవల కాలంలో డెంగ్యూ, చికెన్ గున్యా తదితర రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని ఆదేశించారు. ముస్లింల దైవ ప్రవక్త అయినటువంటి మొహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలోని ముస్లింలు ఘనంగా నిర్వహించుకుని రబీ - ఉల్ - అవ్వల్ మసీదులో ముస్లిం సోదరులతో కలిసి మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మసీదులో కల్వకుర్తి ప్రజలు సుఖశాంతులతో క్షేమంగా ఉండాలని ప్రార్థనలు చేశారు. అనంతరం ఆటోమోబైల్స్ షాపు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సోదరులు, మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని అన్ని గ్రామాలలో మిలాద్-ఉన్-నబి సంబరాలు



( నిజం న్యూస్)) పెద్దమందడి మండలం. సెప్టెంబర్ 16.మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మీలాద్ ఉన్ నబి పవిత్ర పండుగను మండలంలోని అన్ని గ్రామాల ముస్లిం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముస్లిం మత పెద్దలు, ప్రజలు ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలు గ్రామాలలో యువకులు ర్యాలీలు తీశారు. ప్రవక్త ఇచ్చిన సందేశాన్ని నినాదాలుగా చెప్పారు. పళ్ళు ప్రసాదాలు ప్రజలకు పంచారు.